304224

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక చందా వివరాలు
పెంచబడినవి మార్చి నెల (అదివరకునుంచి కలోనూ)

	పేపరుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సరం చందా	64·50	73·00
అర్ధ సంవత్సరం	32·25	36·50
3 నెలల చందా	16·50	18·25
నెల చందా	5·50	6·25

సంపుటం *** విజయవాడ మంగళవారం 27-2 1973 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 318; 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజ్‌డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ప్రధానమంత్రితో గంటసేపు ఆంధ్ర కాంగ్రెస్ ఎం.పి.ల సమావేశం

చర్చలు సంతృప్తికరంగా జరిగినట్లు వెల్లడి

లోక్‌సభలో విడిగా కూర్చోవాలన్న నిర్ణయం వాయిదా: రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు ప్రధానమంత్రి ఇవ్వనున్న సమాధానం కోసం నిరీక్షణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:

ప్రత్యేక రాష్ట్రవాదులైన ఆంధ్ర కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఇవాళ ప్రధానమంత్రిని కలుసుకుని మాట్లాడిన పిదప, లోక్‌సభలో తాము విడిగా కూర్చోవాలన్న నిర్ణయాన్ని ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు సమాధానమిచ్చే వరకూ, వాయిదావేయాలని నిశ్చయించుకున్నారు

ప్రధానమంత్రి రేపు రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు సమాధాన మిస్తారు.

ఆంధ్ర కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఇవాళ ప్రధానమంత్రితో గంటసేపు మాట్లాడారు. తరువాత దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కూడా కలుసుకుని చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌ను విభజించి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్రపతి ప్రసంగంపై కృతజ్ఞత తెలిపే తీర్మానానికి తాము ప్రతిపాదించిన సవరణ గురించి పట్టుబట్టాలా వద్దా అనే విషయాన్ని కూడా ప్రధాన మంత్రి తన సమాధానంలో ఏవి చెబుతారో చూచి నిర్ణయించుకుందామనుకొన్నారు.

ప్రధానమంత్రితో తమ చర్చలు సంతృప్తికరంగా ఉన్నవని, ఆమెను కలుసుకున్న పార్లమెంటు సభ్యులలో ఒకరు చెప్పారు.

రాష్ట్ర విభజన సహా, ఆంధ్ర సమస్యకు సంబంధించిన అన్ని విషయాలను త్వరలో పరిశీలిస్తానని ప్రధాన మంత్రి హామీ ఇచ్చడం వల్లనే ఆంధ్ర కాంగ్రెసు ఎం. పి. లు లోక్‌సభలను రాజ్యసభలోనూ విడిగాకూర్చోవాలన్న నిర్ణయాన్ని వాయిదా వేసుకోవడం జరిగింది. ఆంధ్ర సంక్షోభానికి సమంజసమైన పరిష్కారాన్ని కనుగొనడంలో తనలో పూర్తి విశ్వాసం ఉంది సమాధానమనేందిగా ప్రధాన మంత్రి తమ ఎం.పి.లకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు రేపు సమాధానమిచ్చేటప్పుడు, ప్రత్యేకరాష్ట్ర సమస్యపై కేంద్రప్రభుత్వ ఆలోచన దోరణి ఎలా ఉన్నదీ సూచనగా తెలియజేయగలనని కూడా ప్రధానమంత్రి చెప్పారట.

ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఇప్పుడు సాగుతున్న ఉద్యమం ప్రజా ఉద్యమమేనని ప్రజల మనోభావాలు చాలా గాఢంగా ఉన్నవని ప్రధానమంత్రి అంగీకరించారు.

త్వరలోనే ప్రత్యేకరాష్ట్ర ఉద్యమ నాయకుడైన బి. వి. సుబ్బారెడ్డిని ఆహ్వానించగలనని శ్రీమతి గాంధీ ఈ ఎం. పి. లకు తెలియజేశారు.

ప్రత్యేక రాష్ట్రవాదులైన 15 మంది ఆంధ్ర కాంగ్రెసు పార్లమెంట సభ్యులు— 11 మంది లోక్‌సభ సభ్యులు, 4గురు రాజ్యసభ సభ్యులు — పార్లమెంటులో విడిగా కూర్చోవాలన్న నిర్ణయాన్ని రేపు రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు ప్రధానమంత్రి సమాధానం ఇచ్చే వర్యంతం వాయిదా వేసుకున్నారు. తమకు విడిగా స్థానాలు ప్రత్యేకించమని,లోక్‌సభ సభాపతికి తాము వ్రాసిన ఉత్తరంపై మరో మూడురోజుల వరకు చర్య తీసుకోవద్దని ఇవాళ మళ్లీ సభాపతికి వీరు వ్రాశారు.

ప్రధానమంత్రితో చర్చల తర్వాత ఆంధ్ర కాంగ్రెస్‌పార్లమెంటుసభ్యులత్వరలోపేకేంద్ర రాష్ట్రవిభజనకుబదులుకోవచ్చుననిఆశాభావంతో ఉన్నప్పటికీ, సంక్షుభితమైన ఆంధ్ర ప్రాంతములో మామూలు పరిస్థితి ఏర్పడే వరకూ కాలయాపన చేయాలన్నది కేంద్రం వ్యూహం అయినట్లు కన్పిస్తున్నది.

సమైక్యవాదులు

సమైక్యవాదులైన వాయుకులు— వీరిలో ఆంధ్రప్రాంతానికి చెందిన కేంద్రమంత్రులు కూడాకొందరున్నారు — ఆంధ్రప్రాంతంలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం నెలాఖరుకు సమసిపోగలదని ఆశపడి చల్లారిన ఉద్యమాన్ని మళ్లీ రగుల్కొల్పడం ఎవరి తరం గాదని, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రత్యేక రాష్ట్ర ఆందోళనకారులు బాగా అలసిపోయి వున్నారని ప్రధాన మంత్రికి చెప్పినట్లు తెలిసింది.

ఆంధ్రులు కూడా రాజధానినగరమైన హైదరాబాదులో సమాన హక్కులు, అవకాశాలతో బ్రతుకవచ్చునని అభిప్రాయం కలిగించడానికి కేంద్రం ఏమైనా చర్యలు తీసుకొన్నట్లయితే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం సమసి పోగలదని కూడా వీరు చెప్పారట.ఈ దృష్టితోనే హైదరాబాదును స్వేచ్ఛా మండలముగా గాని, లేదా భారత్‌కు రెండవ రాజధానిగా చేసి కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేసే విషయం గాని కేంద్ర ప్రభుత్వం పరిశీలించ వచ్చు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఎన్. జోగారావు, శ్రీ టి. బాలకృష్ణయ్య, శ్రీ పి. ఆందోళరెడ్డి సహా పార్లమెంట కాంగ్రెసు ఎమ్. పి. లు ప్రధాన మంత్రిని కలుసుకుని ఆంధ్రలో పార్లమెంటు ఉద్యమంలో ఇప్పుడు స్తబ్ధత మాత్రమే ఏర్పడిందని చెప్పారు. ఉద్యమాన్ని శాంతియుతంగా నడపాలని పార్లమెంటు వాద నాయకులు విజ్ఞప్తి చేసినందున అక్కడ మామూలు పరిస్థితులు పునరుద్ధరించబడినవని ప్రత్యేక రాష్ట్రం మినహా మరి దేనికీ ఆంధ్రులు అంగీకరించబోరని వీరు ప్రధాన మంత్రికి స్పష్టం చేసినట్లు తెలియవచ్చింది.

ఈ దశలో సమైక్య రాష్ట్ర పరిధిలో పరిష్కారాన్ని కనగొనడం వృథా అని కూడా వారు ప్రధానితో చెప్పారు.

---:o:---

తెనాలి, ఫిబ్రవరి 26 : తెనాలిలో ప్రత్యేక ఆంధ్రవాదులపై సమైక్యతావాదుల గూండాయిజం పిరికిపందల పని అని దీనివెనుక ఏదో కుట్ర ఉన్నదని, ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి వాయకుడు శ్రీ చలసాని వీరేంద్ర ఒక ప్రకటనలో కోరారు.



రాష్ట్రపతిలో సమైక్యత్రా సభలు ఏర్పాటు చేయాలి

—శ్రీ పి. వి. సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26: రాష్ట్రాన్ని విభజించాలని కోరేవారు పిచ్చివాని స్వరంలో విపసిస్తున్నారని, ప్రజలు విదులోకొంటున్న సమస్యల పట్ల వారికి ఆసక్తి లేదని ఆంధ్ర, తెలంగాణాలలో వున్న కొన్ని శక్తులు ప్రజలను తమ స్వప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుడు శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

విన్న సాయంత్రం ఇక్కడ గాంధీభవన్‌లో పిసీసీ కాంగ్రెసు కార్యకర్తల సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఈ సదస్సుకు మాజీ కార్మికశాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ నరసింహారావు మాట్లాడుతూ పార్టీ ప్రతిష్ఠను కాపాడే సవాలును కాంగ్రెసు వాదులు స్వీకరించాలని, ఉభయప్రాంతాలలోను ఆందోళన నడుపుతున్న పార్టీలు శక్తులను ఎదుర్కొనాలని కోరారు.

నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోయి, మంచి నీరు విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడి ప్రజలు అవస్థలు పడుతోంటే ఈ సమస్యల పై ఎవరూ ఆందోళన చేయకుండా, వీటినుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి కొన్ని స్వార్థపర శక్తులు ప్రయత్నిస్తున్నవని పార్టీలు వంటి చిన్న సమస్యల వైపు ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నవని ఆయన అన్నారు.

ఈ స్వార్థపర శక్తులు ప్రయత్నాలను కాంగ్రెసు మినహా మరే పార్టీ భగ్నం చేయజాలదని , కాంగ్రెసు వాదులు ఈ పని చేయకపోతే రాష్ట్ర భవిష్యత్తు అస్తవ్యస్తమై పోగలదని శ్రీ పి. వి. పేర్కొన్నారు.

ఆంధ్రలోని ఆందోళనకారులు తెలంగాణాకు బియ్యం, పాలు సరఫరా కాకుండా చేయడం వల్ల ఇటు తెలంగాణా ప్రజలు అటు ఆంధ్రలోని ఉత్పత్తిదారులు కష్టాలు పాలవుతున్నారని, ఆంధ్రలో బియ్యంబస్తాలు. 50 చొప్పున విక్రయించబడుతున్నదని తెలంగాణాలో ధర బస్తా రు 250 వున్నదని, తెలంగాణా ప్రజలకుపాలు లేవని, ఆంధ్రలో పాలు పెద్ద యెత్తున వృథా అవుతున్నవని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని విభజించాలని కేంద్రప్రభుత్వం కోరడం లేదని పార్లమెంటు కూడా రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తున్నదని అందుచేత కాంగ్రెసు వాదులు పార్టీలు కాంగ్రెసు వాదులను ఒప్పించి సమైక్యవాదుల శిబిరములోకి తీసుకురావాలని శ్రీ నరసింహారావు అన్నారు.

అన్ని జిల్లాలలోను, తాలూకాలలోను సదస్సులు జరిపి సమైక్యత వల్ల వున్న ప్రయోజనాలను వివరించి ప్రజలకు సత్య చెప్పాలని ఆయన ప్రజలకు ముఖ్యంగా

(మిగతా 2వ పేజీలో)

పిపుసా త్రాగి మృతి చెందిన వారి సంఖ్య 80కి పెరుగుదల

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : సూర్యాపేటలో శుక్రవారంనాడు విషపు తాటైన పిపుసా త్రాగిన మృతుల సంఖ్య ఇప్పుడు 80 కి పైగా పెరిగింది. అధికారులు 60 వరకు మృతదేహాలను లెక్కించినప్పటికి, శవపరీక్షలను తప్పించుకునే ఉద్దేశ్యంతో మరి 25 మంది మృతదేహాలను వారి బంధుమిత్రులు దహన సంస్కారాలుచేసి వుంటారని భావిస్తున్నారు.

సూర్యాపేట ఆసుపత్రిలో మరిద్దరు మరణించడంతో అక్కడ మృతు సంఖ్య 36 కు పెరిగింది. సట్టగాంలోని సమీప గ్రామాలలోనూ పసుపేటు కల్లుకొట్టులో మరి 18 మంది మరణించారు. పిల్లల మధ్యలో ముగ్గురు మరణించారు. [illegible] చేర్చిన ముగ్గురిలో [illegible]

శ్రీ పి. నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, టవును మున్సిపల్ చెయిర్మన్ ఉస్మానియా ఆసుపత్రిలో మరణించారు.

ఈలోగా రాష్ట్ర నేరాల శాఖ పోలీసు సూపరింటెండెంటు శ్రీ తుల్జారాజ నేడు సాయంత్రం సూర్యాపేట వెళ్లారు. ఆయన కేసును స్వయంగా దర్యాప్తు చేస్తారు.

గవర్నరు సలహాదారు శ్రీ హెచ్.పి. పరీక్, పోలీసు డి. జి. శ్రీ జె. ఎస్. శ్రీనివాసన్‌తో కలిసి నేటి ఉదయం సూర్యాపేట వెళ్లారు. నల్గొండ కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు ఈ సందర్భంలో సమాలోచనలు జరిపారు. రాజకీయ నాయకులు తోసు, ప్రజాజనులతోను

(మిగతా 2వ పేజీలో)

జనతా, ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలు ప్రారంభం

మద్రాసు, ఫిబ్రవరి 26 : మద్రాసు—ఢిల్లీల మధ్య జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడక ఈనెల 28 నుంచి తిరిగి ప్రారంభం కాగలదని దక్షిణ రైల్వేవారు నేడు ప్రకటించారు.ఆందోళనం కారణంగా ఈ రైళ్ల రాకపోకలను అంతవరకు రద్దుచేయడం జరిగింది.

హావురా— హైదరాబాద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్‌లు, రెండు వైపులనుంచి నడక 27 వ తేదీనుంచి ప్రారంభం కాగలదని దక్షిణ మధ్య రైల్వేవారు నేడు ప్రకటించారు.

హావురా— మద్రాసుల మధ్య కూడా రెండు వైపులనుంచి జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్లు మార్చి ఒకటవతేదీనుంచి ప్రారంభం కాగలవని కూడా ప్రకటన జరిగింది.

---:o:---

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : ఉర్దూ భాషాభివృద్ధికి సూచనలు చేయడానికి కేంద్రం నియమించిన ఉన్నతాధికార సంఘం నివేదిక త్వరలోనే కేంద్రానికి అందగలదని భారత ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

అల్లర్లవల్ల రైల్వేలకు రు. 20 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి26:ఆంధ్రప్రదేశ్‌లో సాగుతున్న ఆందోళన, అస్సాంలో యిటీవల జరిగిన భాషాసంబంధమైన అల్లర్లు కారణంగా రైల్వేల ఆర్థిక వ్యవస్థకు 20 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషీ నేడు రాజ్యసభలో తెలిపారు.

రైల్వే ఆస్తుల విధ్వంసానికి పాల్పడిన వారికి కఠినాత్ తీవ్రమైన శిక్ష విధించడానికి వీలుగా భారత రైల్వేల శాసనాన్ని సవరించనలని సంకల్పించినట్లు ఆయన తెలియజేశారు.

కోటి రూపాయల విలువైన రైల్వేఆస్తి, రైల్వేల అజమాయిషీలో వున్న ప్రైవేటు ఆస్తి ఈ ఆందోళనలో దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు.

రాష్ట్ర విభజన ఒక్కటే ప్రస్తుత సంక్షోభానికి పరిష్కార మార్గం

—శ్రీ బి. వి. సుబ్బారెడ్డి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

విజయపురి, ఫిబ్రవరి 26 : ప్రస్తుత ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ఢిల్లీ నాయకులకు ఆంధ్ర కాంగ్రెసు కార్యనిర్వాహక సమితి సభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి మధ్య నిర్వహించిన 'రహస్య సమావేశం' వెంచే తెలిసొచ్చే మూవన లేవీ లేవు. ఇక్కడ రెండు రోజులపాటు విశ్రాంతికై శనివారం రాత్రి వచ్చిన శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఒక్క విషయం మాత్రం స్పష్టం చేశారు. తాను వ్యక్తిగతమైన ప్రతిపత్తుకు లేదా మర్యాదకాలకోసో ఢిల్లీ వెళ్లటంలేదు అన్న వాదాన్ని ఆయన ఖండించారు.

అయితే ప్రతిష్ఠకు ప్రాకులాడరాదు అన్న మాట వాస్తవమే గాని ఇటువంటి అతిముఖ్యమైన, ప్రజలందరికీ సంబంధించిన అంశాల విషయంలో "రాజనీతిజ్ఞత" రాజకీయ చాతుర్యం రెండూ తప్పకుండా వినియోగించాలని, తాము రాజకీయ వివేచనను ప్రదర్శిస్తున్నామనే ఆత్మవిశ్వాసంతో వున్నామని, ప్రత్యేకాంధ్ర ఉద్యమరంగంలోకి గత సంవత్సరం డిసెంబర్ 17 నుంచి దిగిన శ్రీ బి. వి. అన్నారు.

కాంగ్రెసు అధిష్ఠానవర్గంలో గాని లేదా శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీ శంకర్‌దయాల్ శర్మ మున్నగువారితో గాని నేడిపిడిగా కలిసిడిగా ఎట్లా చర్చించినా రాగల ప్రయోజన మేమీ వుండబోదని, ఎందుకంటే నిర్ణయాధికారం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీదేనని ఆయన అన్నారు.

మనం వారితో మాట్లాడటం, వారొకవేళ చెప్పటం, మళ్లీ వారు మనకు చెప్పటం యిదంతా ఎందుకు,చర్చించటం వేదో నేరగా అమెలోనే మొదలు పెట్టాలని ఆయన అభిప్రాయ పడుతున్నట్లు వారి మాటలనుబట్టి తెలుస్తోంది.

షరతులు మారవాలే

అయితే తన షరతులు మాత్రం అదే సి.ఆర్.పి.ని ఉపసంహరించటం అందులో ముఖ్యంకైది. సి.ఆర్.పి.ని కొన్నిచోట్ల బారకాసుల్లోకి పంపిస్తున్నాము అన్నారుగాని వారు రోడ్ల మీదే తిరుగుతున్నారు. దారి కాసి మోటారు వాహనాలు తనిఖీలు, సోదాలు చేస్తూనే వున్నారు అని శ్రీ బి. వి. అన్నారు. తాము మొదట్నించి అదే వైఖరిపై అదే మాటపై వున్నామన్న శ్రీ బి.వి. సుబ్బారెడ్డి తంగేడులో జరిగిన చర్చల సారాంశంపై అడిగిన ప్రశ్నలకు యిదమిత్థమనదగిన సమాధానాలు యివ్వలేదు. అక్కడ చేసిన తీర్మానాలు అవీ పత్రికలకు విడుదల చేసినవి మించి మరేయో విశేషం లేదన్నట్లుగానే మాట్లాడారు. శ్రీ కృష్ణ మూర్తినాయుడు మున్నగు వారు ఢిల్లీ వెళ్లటానికి కారణాలు, వారి వారి వ్యక్తిగతమైన విశ్వాసాలకు చెందినవేనన్న విషయం మరోసారి చెప్పారు.

పరస్పర విరుద్ధమైన ప్రకటనలు

శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ హోంమంత్రి హోదాలో ముందుగా ఏర్పరచుకున్న భావాలు, నిర్ణయాలు లేకుండా స్వేచ్ఛగా మాట్లాడే టందుకు అవకాశం కేంద్రం యిస్తుగదన్న ప్రకటనలు చేస్తూంటే, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి హోదాలో శ్రీ యాదవ్ యిదంతా స్వార్థపరులు, స్వప్రయోజనపరుల కుతంత్రమంటూ ఉద్యమాన్ని కించపరచటం కేంద్ర నాయకత్వంలోకి ఈ రెండు వాక్యాల దోరణిని తాము సహించం, భర్యం చెందుతున్నాము అని ఆయన అన్నారు. కేంద్రం 'సౌహార్ద హృదయంతో' మాట్లాడటానికి సిద్ధం కావటం మంచిదేనటంలో సందేహములేదంటూ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తాముమాత్రం నూటికీనూరు పాళ్లు వేర్పాటు మాత్రమే కలిగివుంటామని విభజనకు తక్కువైన ఎట్టి ప్రతిపాదనను అంగీకరించబోమని శ్రీ బి. వి. చెప్పాలసినన్ని మాటలలో స్పష్టం చేశారు. అయితే కేంద్రదృష్టిలో వున్నట్లు కొందరు అభిజ్ఞులు చెపుతున్న కొన్ని ప్రతిపాదనలు ఉదాహరణకి, జోనరతు సమైక్యత, జంటనగరాలకు "స్వేచ్ఛ" లాంటివి ఆయన 'వినను' అంటూ కొట్టిపారేయక 'వినే' వీటిలో ఏ ఒక్కదానికి తెలంగాణా ప్రజలు ఒప్పుకోరు. ఒప్పుకుంటే ఆదిలోనే సమస్య తల ఎత్తకపోను అని, ఇక వేర్పాటు మాత్రమే మిగిలిందని, అది ఎంత తక్కువ బాధగా జరిగితే అంత మేలన్న భావన వ్యక్తం చేశారు.

ఉద్యమం సంగతి: హింస విషయం

ఉద్యమంలో విరామం లేదా తగ్గుముఖం విషయం, దానిపై కొందరు మాటలు ఆయన దృష్టికి తేగా యీ విధమైన మనోద్వేగంతో యీ మాత్రం 'విరామం' అనుకోవటమే కాదని అన్నారు. ఉద్యమం అగి పోతుందన్న శంకలకు తావుస్థానం లేదు అన్నారు పైగా ఇంకా నాలుగైదురోజులో తేలిపోతే

మిగతా 6వ పేజీలో

పాలప్రాజెక్టు సిబ్బంది సమ్మె కొనసాగింపు

విజయవాడ, ఫిబ్రవరి 26 : ఆంధ్రప్రాంతం పాలప్రాజెక్టు ఉద్యోగులు, కార్మికుల సారధ్యసంఘం నిన్న విజయవాడలో సమావేశమై జనవరి 11 నుంచి తాము జరుపుతున్న సమ్మె పరిస్థితిని సమీక్షించి, సారధ్య సంఘం మళ్లీ సమావేశమై నిర్ణయం తీసుకొనే వరకు సమ్మె కొనసాగించాలని నిర్ణయించారు.

రాష్ట్రపతి, ప్రధాని ప్రభుత్వాలు శాంతియుతపరిష్కారాలకు ప్రయత్నించి సమస్యకు ఆంధ్రప్రాంతంలో శాంతి నెలకొన్నదని, కాని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుపై సూత్రప్రాయంగా ప్రకటన చేయడం కాని, ప్రత్యేకరాష్ట్ర ఉద్యమ నాయకులతో అర్థవంతమైన చర్చలు జరపడంకాని చేయలేదని,ఆందుచేత ఈ నెల 28న ముగియవలసిన పాలప్రాజెక్టు సిబ్బంది సమ్మె కొనసాగింపబడుతుందని సారధ్య సంఘం తన తీర్మానంలో పేర్కొన్నది.

పాల ఉత్పత్తిదారులు, పిని యోగదారులు, ఇతర ప్రముఖ సంస్థలు, వ్యక్తులు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని, ఆహ్వానం వచ్చినప్పుడు ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరపడానికి తమ సంసిద్ధత వ్యక్తం చేసింది.

ఈ నెల 21 వ తేదీన పూర్ణిమ థియేటర్‌లో 'బాంధవ్యాలు' చిత్ర ప్రదర్శనల్లో సమ్మె చేస్తున్న పాలప్రాజెక్టు సిబ్బందికి సహాయంగా 600 రూపాయలు అందించినట్లు తెలుపుతూ, ఈ ప్రదర్శనలో సహకరించిన పూర్ణా పిక్చర్స్, ఊరి శ్రీనివాస్ థియేటర్ యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇటీవల పనులలో చేరిన విజయవాడ పాలప్రాజెక్టుకు చెందిన కొందరు గెజిటెడ్ అధికారులు సమ్మె చేస్తున్న ఉద్యోగులలో భీతి కలుగ తేవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చిందని, సమ్మె చేస్తున్న సిబ్బంది విషయంలో జోక్యం చేసుకోరాదని వారిని కోరుతున్నామని ఈ సంఘం తెలిపింది. సమ్మె చేస్తున్న సిబ్బందికి సహాయం చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ముక్రమ్‌జాహి రోడ్డులో భవనాల నిర్మాణ పథకం

హైదరాబాదు, ఫిబ్రవరి 26: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పెక్కు అంతస్థుల భవనాల నిర్మాణానికి గాను ముక్రమ్‌జాహి రోడ్డులో నాంపల్లి క్రాస్‌రోడ్‌నుంచి మొజాంజాహి మార్కెట్ క్రాస్‌రోడ్డుకు మధ్య వున్న రెండు వైపుల స్థలం 22 ఎకరాలను రాష్ట్ర గృహ నిర్మాణ బోర్డుకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ ప్రాంతాన్ని నివాసం— దుకాణాలు కేంద్రంగా అభివృద్ధి చేయదలచారు. బోర్డువారు ఏడు అంతస్థుల భవనాలు రెండు, నాలుగు అంతస్థుల భవనాలు నాలుగు, రెండు అంతస్థుల భవనాలు మూడు ఇదివరకే నిర్మించి ఆఫీసుల కోసం అద్దె ప్రాతిపదిక మీద కేటాయించారు.

ఇప్పుడు ముక్రమ్‌జాహి రోడ్డు మీద రు. 107 లక్షల ఖర్చుతో పెద్ద భవనాల నిర్మాణానికి కేంద్ర గృహ నిర్మాణ సంస్థనుంచి రు. 80 లక్షలు అప్పు తీసుకున్నారు. ఇక్కడ నిర్మించే భవనాలను సగం సరావరి కొనుగోలు, సగం అద్దెకొనుగోలు పద్ధతిని కేటాయిస్తారు.

వేర్పాటు ఉద్యమంపై డి. ఎం. కె. వైఖరి

హైదరాబాదు, ఫిబ్రవరి 26 ఆంధ్ర—తెలంగాణాలోని వేర్పాటు ఉద్యమానికి డి ఎం కె.పార్టీ నైతిక బలాన్ని మాత్రమే ఇస్తున్నదని అంతకు మినహా మరేదీ చేయడం లేదని తెలంగాణా డి ఎం. కె మాజీ నాయకుడు శ్రీ ఎం ఎ రహమాన్ విలేకరులకు చెప్పారు. డి ఎం.కె. విధులు ఇస్తున్నదనే వార్తలో నిజం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజనతద్యమనేతనవిశ్వాసాన్ని ప్రకటించారు.

కొడంగల్ ఎం. ఎల్. ఏ. ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : శ్రీ ఎన్. వెంకటయ్య, కొడంగల్ ఎం. ఎల్. ఏ. నేడొక ప్రకటన ద్వారా రాష్ట్ర విభజనను కోరుతూ ప్రకటన చేసినట్టు ప్రత్యేకతెలంగాణా కాంగ్రెస్ పోరం వారొక ప్రకటన చేశారు. గత 17 సంవత్సరాలుగా తెలంగాణా ప్రజలకు జరిగిన అన్యాయాలను అయన ఈ ప్రకటనలో వివరిస్తూ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలోనే ప్రజలకు న్యాయం కలుగుతుందనే నమ్మకం తనకు కలిగిందని కూడా ఆయన ఈ ప్రకటనలో వివరించారు.

ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పథక్‌కు నేడు 77 సంవత్సరాలు నిండాయి.

రేపోయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, టూరిజం శాఖామంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ మొదలైన వారు నేటిఉదయం ఆయనను కలుసుకుని అభినందనలు తెలిపారు.

సాధ్యమేమో ఆఖరు యత్నం వారు చేయగలరని ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన సమైక్యవాద నాయకులు చెబుతున్నారు. శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, మాజీమంత్రులు తోడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి,శ్రీ ఎన్. జి. రంగా ప్రభృతులను కూడా కాంగ్రెసు అధ్యక్షులు సంప్రతింపులకు ఆహ్వానిస్తారని తెలుస్తోంది.

సమితి అధ్యక్షులు పెట్టిన షరతులను ఒకటొకటిగా కేంద్ర ప్రభుత్వం మన్నిస్తున్నట్లు విన్న ఆరు జిల్లాలో సైన్యాన్ని ఉపసంహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేయడం ప్రత్యేక రాష్ట్ర వాదులకు సంతోషాన్ని కలుగజేసింది. కేంద్ర రిజర్వు పోలీసు దళాన్ని కూడా క్రమంగా వారు ఉపసంహరించుకుంటారని ప్రత్యేక రాష్ట్ర వాదులు ఆశిస్తున్నారు.

దవుర్జన్య సంఘటనలు చాలావరకు తగ్గిపోయినందువల్ల కూడా రాష్ట్ర విషయమై పరిష్కార సాధనకు అనువైన వాతావరణం ఏర్పడినందుకు కేంద్ర నాయకులు సంతోషిస్తున్నారని కూడా ఇక్కడకు వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు, శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు, శ్రీ డి. మునిస్వామి బెంగుళూరునుంచి హైదరాబాద్ చేరుకున్నారు.

శ్రీ బసిరెడ్డి ఇవ్వాళ రాత్రి కడపనుంచి వచ్చాక వారంతా కలసి రేపు నాగార్జున సాగర్ వెడతారు. శ్రీ మూకల రామచంద్రారెడ్డి, శ్రీ [illegible] నాయుడు, శ్రీ మూర్తి [illegible] సమస్య పరిష్కారాన్ని గురించి ఇవ్వాళ సంప్రతింపులు జరిపారు.

పుచ్చిపోయిన దంతాలను తిరిగి ఉపయోగంలోకి తెచ్చే పద్ధతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : పుచ్చిపోయిన పన్నుతో చికిత్సకోసం దంత వైద్యుడువద్దకు వెడితే సాధారణంగా జరిగేది ఇది: రోగి ఒకపన్ను పోగొట్టుకుని, బాధామయమైన నుఖంలో బయటికి వస్తాడు.

అయితే బాగా పుచ్చిపోయిన పన్నును కూడా ఇక "త్యాగం" చెయ్యవలసిన అవసరంలేదని, మద్రాసు వైద్య కళాశాలకు చెందిన దంతవైద్యుడు డాక్టర్ బి. సి. రాజన్ చెబుతున్నారు.

ఈయన చెప్పే కొత్త పద్ధతి చికిత్స ఇలా వుంటుంది : పుచ్చిపోయిన పన్నును వైద్యుడు పీకివేసి, ఉప్పు నీటితో దానిని శుభ్రపరిచి, తగు పదార్థంతో దానిని నింపి, తిరిగి దానిని రోగినోటిలో యథాస్థానంలో అమర్చుతారు. ఇదంతా చేయడానికి సుమారు అర్ధగంటపడుతుంది. పన్ను 15 నుంచి 20 రోజుల్లోగా మామూలు పన్ను అయిపోతుంది.

తమిళనాడు సరికోధనా పథకం పెట్టుబడితో డాక్టర్ రాజన్, ఆయన అసిస్టెంట్‌లు ఈ కొత్త పద్ధతి (టి. ఆర్. పి.)ని రూపొందించారు. మామూలు ఉపకరణాలు ఉపయోగించి ఏ వైద్యుడైనా ఈ పద్ధతిని అమలు పర్చవచ్చునని డాక్టర్ రాజన్ తెలిపారు.

గడచిన రెండు సంవత్సరాలలో ఆయన ఈ పద్ధతిద్వారా 102 పన్నులను రక్షించగలిగారు.

హైదరాబాద్‌లో దొంగ సారాదుకాణాలపై దాడి

—పెక్కు మంది అరెస్ట్

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : సూర్యాపేటలో విషసారా త్రాగి 50 మంది మరణించిన సంఘటన దరిమిలా హైదరాబాద్‌లోని దొంగసారా దుకాణాలపై పోలీసులు నిన్నరాత్రి పెద్ద ఎత్తున దాడులు జరిపారు.

పోలీసులు నగరంలోని మీర్‌చౌక్, ఫర్‌హత్‌నగర్, ఉప్పుగుడా, గవులిపురా, చార్మినార్ ప్రాంతాలలో దొంగసారా దుకాణాలపై దాడులు జరిపి ఏడుగురిని అరెస్టుచేశారు. 20 లీటర్ల కల్లు, 20 లీటర్ల గుడుంబాను స్వాధీనపరచుకున్నారు. మెహిందీ ప్రాంతంలో అయిదుగురు వ్యక్తులను కూడా అరెస్టు చేశారు.

ఈ దాడులు జరుగుతుండగా మరి కొన్ని దొంగసారా దుకాణాలవారు తమ దుకాణాలను మూసివేశారు.

పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. విజయరామారావు పర్యవేక్షణలో నర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ రాజమల్లారెడ్డి, శ్రీ యోగేందర్ రెడ్డి ఈ దాడులు నిర్వహించారు.

సూర్యాపేట సంఘటనపై ఉన్నత స్థాయిలో విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. మాణిక్యరావు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

హైకోర్టు న్యాయమూర్తిచే దర్యాప్తు జరిపించి ఆరువారాలలో నివేదిక ప్రకటించాలని ఆయన కోరారు.

దొంగసారా వ్యాపారం పెద్ద ఎత్తున జరగడం ఆశ్చర్యకరంగా వున్నదనిఆయన అన్నారు.

చెన్నారెడ్డి సంతాపం

సూర్యాపేట సంఘటన పట్ల డాక్టరు ఎన్. చెన్నారెడ్డి గాఢ విచారం తెలుపుతూ ఈ సంఘటనపై న్యాయవిచారణ జరపాలని కోరారు. మృతుల కుటుంబాలకు ఆయన తన సానుభూతి తెలిపారు. శ్రీ రెడ్డి సూర్యాపేటకు బయలుదేరి వెళ్లారు.

సూర్యారావుపేట మృతులు

(1వ పేజీ తరువాయి)

మాట్లాడారు. ఈ విషాద సంఘటనలో మరణించిన కొందరి గృహాలకు వెళ్లి, సాధ్యమైనంత వరకు సహాయపడడానికి వాగ్దానంచేసి, ఓదార్పువచనాలు చెప్పారు.

ఈ విషాద సంఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రు. 500 లు చొప్పున నగదు సహాయం చేయడానికి, కుటుంబ సభ్యులకు కొంత పని చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషపూరిత సారాయికి సంబంధించిన పరీక్షల నివేదిక రావలసివుంది "దొంగ సారాయి"లో మత్తు ఎక్కువగా కలిగించడానికి ఎండ్రిన్ లేదా మరొక రసాయన పదార్థం కలిసివుండున ఈ చావులు సంభవించి వుండవచ్చునని అధికార వర్గాలు అనుమానిస్తున్నవి. ఈ రకం సారాయి దొంగచాటుగా బహుశా హైదరాబాద్‌లో ఇందుకు ప్రసిద్ధి చెందిన ధగల్‌పేట ప్రాంతంనుంచి వచ్చి వుండవచ్చునని కూడా అనుమానిస్తున్నారు.

అధికారుల కథనం ప్రకారం టపుములో లైసెన్సు పొందిన దుకాణాలు ఎనిమిదివుండగా సుమారు 14 వరకు లైసెన్సులు లేని దుకాణాలు దొంగవ్యాపారం సాగిస్తున్నవని, ఏరికి వచ్చే దొంగసారాయి ధూల్‌పేట ప్రాంతంనుంచి వస్తున్నదని కూడా తెలుస్తున్నది.

ఈ దుస్సంఘటన జరగడానికి రెండు రోజులు ముందు సమీప గ్రామంలో ఒక జాతర జరిగింది. సారా త్రాగుడుహెచ్చుగా జరిగింది. ఈ వ్యాపారం చేసే దుకాణదారులు సప్లయిలు కొరతవల్ల మరొక మత్తు పదార్థం ఏదో కలిసి అమ్మకాలు జరిపినందున, ఇంత మంది చనిపోవడం సంభవించి వుండవచ్చునని భావిస్తున్నారు.

లారీల డ్రయివర్లు చాలా మంది ఈ విష పూరితమైన సారాయిని త్రాగారని చెబుతున్నారు కాని, తోవలో మరణాల సంగతి తెలియలేదు. ఇందుకు సంబంధించిన సమాచారం తెలిస్తే వివరాలు తెలియజేస్తూ అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పొరుగు జిల్లాల వారికి పోలీసులు హెచ్చరిక చేశారు.

—:o:—

జి. వెంకటస్వామి, వి. బి. రాజుల వైఖరి

కె. వి. కేశవులు విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26: నిన్న ఇక్కడి గాంధిభవన్‌లో జరిగిన సభలో శ్రీ వి. బి. రాజు చేసిన ప్రసంగం తనకు ఆశ్చర్యాన్ని కలిగించినదని శాసన సభ్యుడు శ్రీ కె. వి. కేశవులు ఒక ప్రకటనలో అన్నారు.

"డాక్టరు చెన్నారెడ్డి ఆంధ్రులను దోపిడీదారులు అని అన్నారు. ఆంధ్రులు హైదరాబాద్‌లో ద్వితీయశ్రేణి పౌరులుగా చూడబడుతున్నారని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు. వీరిద్దరు ఇప్పుడు చేతులు కలిపి రాష్ట్ర విభజన కోరుతున్నారు," అని శ్రీ వి. బి. రాజు విమర్శించారని, ఈ ఇద్దరు నాయకులు విభజన కోరడంలోను, ఇందుకోసం స్నేహంగా చేతులు కలపడంలోను తప్పులేదని శ్రీ కేశవులు పేర్కొన్నారు.

ఆంధ్ర, తెలంగాణాల ప్రజలలో భావాలు తీవ్రస్థాయికి చేరినందున ఇలాంటి వ్యతిరేక వాతావరణంలో సమైక్యతను బలపరంతంగా రుద్దడం సాధ్యపడని విషయమని ఆయన అన్నారు.

శ్రీ వి. బి. రాజు, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ చెన్నారెడ్డి పట్ల గల ద్వేషమనే వ్యాధితో బాధపడుతున్నట్లు కనిపిస్తున్నదని శ్రీ కేశవులు వ్యాఖ్యానించారు.

—:o:—

ఏలూరులో 54 మంది అరెస్టు

నాటుబాంబులు ఇతర ప్రేలుడు సామగ్రి స్వాధీనం

ఏలూరు, ఫిబ్రవరి 26: నిన్న ఇక్కడ సమైక్యతావాదుల పూరేగింపుపై దాడి చేయడానికి ప్రయత్నించినందుకు, లేదా ప్రేలుడు పదార్థాలను చేపట్టినందుకు పోలీసులు 54 మందిని అరెస్టు చేశారని జిల్లా కలెక్టరు శ్రీ గోవిందరాజన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ముందు జాగ్రత్తల నిమిత్తం 23 వ తేదీన 18 మందిని, 24వ తేదీన 4 గురిని కస్టడీలోకి తీసుకున్నారు.

నిన్న ఎనిమిది మంది ప్రభుగాణులు గల ఒక అంబాసిడర్ కారును పోలీసులు ఆటకాయించి, దానిలో వున్న పది పెద్ద నాటు బాంబులను, రెండు టిన్నుల పెట్రోలును, ఒక విస్కీ సీసాను స్వాధీనపరచుకున్నారు.

మరొక అంబాసిడర్ కారును ఆటకాయించి కృష్ణా జిల్లాకు చెందిన అరుగురు ఆంధ్రసేన నాయకులను, అనాంచనీయ పత్రాలను పట్టుకున్నారు.

నిన్న సాయంత్రం సమైక్యవాదుల పూరేగింపు జరుగుతున్న సమయంలో ఆందోళనకారులను తీసుకు వెడుతున్న మరొక కారును పోలీసులు పట్టుకున్నారు. మరి కొందరిని కూడా అరెస్టు చేసి వారివద్ద గల సోడా బుడ్లను, కర్రలను, సైకిళ్లచైన్లను స్వాధీనపరచుకుని వారిపై కుట్రకేసు రిజిస్టరు చేశారు. (స్వ. వి)

—:o:—

కృష్ణా–గోదావరి జలాల వివాదం

ఏడాదిలో వివేదిక రాగలదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: కృష్ణా–గోదావరి నదీ జలాల వివాదాన్ని విచారించే ట్రిబ్యునల్‌ను త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలని ఒక సంవత్సరం వ్యవధిలో నివేదికను అందజేయాలని కోరడం జరిగినట్లు ఇరిగేషన్ శాఖలో డిప్యూటి మంత్రి శ్రీ బాల గోవిందవర్మ రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పడించారు.

—:o:—

పారిస్‌లో వియత్నాంపై అంతర్జాతీయ మహాసభ ప్రారంభం

పారిస్, ఫిబ్రవరి 26 : వియత్నామ్ సమస్యపై అంతర్జాతీయ మహాసభ నేడిక్కడ ప్రారంభమైంది.

ఈ మహాసభ సమావేశాలకు పోలెండ్, కెనడా ప్రతినిధులు ఒకరి తర్వాత మరొకరు అధ్యక్షత వహించాలని ఏదేశాంగ మంత్రులు అంగీకరించారు.

(ప్రత్యేక తెలంగాణాకోసం 13వ తేదీన ఆదిలాబాద్‌వద్ద తెలంగాణా న్యాయవాదుల రిలే నిరాహారదీక్ష దృశ్యం. విడమనుంచి కుడికి (శ్రీయుతులు పి. అనంతరెడ్డి, ఎం. మోహనకృష్ణారెడ్డి, టి. ఎం. కె. లోకి (మాజీ ఉప మేయరు), డి. లక్ష్మారెడ్డి.

గుంటూరులో టెలిఫోన్ ఆఫీసులవద్ద పికెటింగ్ : మహిళలు సహా 60 మంది ఉద్యమకార్లు అరెస్ట్

గుంటూరు, ఫిబ్రవరి 26: ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల విద్యార్థి కార్యవర్గ సంఘ కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. రామారావుతు ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించారు.

నేటి మధ్యాహ్నం టెలిఫోన్స్ డివిజనల్ అక్కౌంట్స్ ఆఫీసును, లక్ష్మీపురంలోని టెలిఫోన్ ఇంజనీరింగ్ డివిజనల్ ఆఫీసును ఉద్యమకారులు పికెటింగ్ చేసి ముక్తివాహిని, ఆనందతీర్థ అగ్రహారం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఇంకా ఇతర సంస్థలు నాటిని మూసివేయించారు.

ఈ సందర్భంలో పోలీసులు 40 మంది స్త్రీలను, 20 మంది పురుషులను అరెస్టు చేశారు.

\+ \+ \+

ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా ఈ సంవత్సరం శివరాత్రి మహోత్సవమునకు కోటప్పకొండ, అమరావతి, కోదాడలకు స్పెషల్ బస్‌లు వేయడం లేదని అధికార్లు తెలుపుతున్నారు. (స్వ.వి)

సమైక్యతావాదుల సభలు

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెస్‌వాదులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ప్రజల సమైక్యత చారిత్రక పరిణామంలో స్థిరపడినట్టిదని, ఉభయ ప్రాంతాలలోను ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన ప్రకాష్యామ్యానికి సవాలువంటిదని అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి వైఖరిని ఆయన విమర్శిస్తూ, ఆంధ్ర, తెలంగాణా ప్రజలమధ్య విద్వేషాన్ని సృష్టించడంలో ఈయన ముఖ్యమైన పాత్ర నిర్వహించారని, ఉద్యోగులను జర్నలిస్టులను ఆయన బెదరించడం ఫాసిస్టు దోరణికి తార్కాణమని శ్రీ రాజు ఖండించారు.

ఎన్. జి. ఓ. లు తమ పనులోకి తిరిగి వచ్చి ప్రజలపట్ల గల బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, డాక్టర్ చెన్నారెడ్డి ఇటీవల ఒక సభలో జర్నలిస్టులను బెదరించడాన్ని ఖండిస్తూ, గతంలో హిట్లర్ కూడా ఇలాంటి సాహసం చేయలేకపోయాడని కాని శ్రీ చెన్నారెడ్డికి ప్రజలకు ద్రోహం చేయడం, జర్నలిస్టులను విమర్శించడం తప్ప మరేమీ చేతకాదని అన్నారు.

గత ఎన్నికలలో తుడుచుపెట్టుకుపోయిన జనసంఘం, స్వతంత్ర, సంస్థా కాంగ్రెసు వంటి ప్రతిపక్ష పార్టీలు ఈ ఆందోళనల నేపథ్యంలో మళ్లీ ప్రచారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నవని నీటి పట్ల ప్రజలు అప్రమత్తముగా వుండాలని శ్రీ వెంకటస్వామి పేర్కొన్నారు.

నిన్న సూర్యాపేటలో విషం కలిసిన సారాయి త్రాగి 50 మంది మరణించిన సంఘటన పట్ల విచారం తెలుపుతూ, మృతుల కుటుంబాలకు ఆయన తన సానుభూతి వెల్లడించారు.

శ్రీ టి. అంజయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలోని వేర్పాటువాద శక్తులనవాలను కృతనిశ్చయంతో ప్రజలు ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రధానమంత్రి అభ్యుదయ విధానాలను నీరు కార్చాలని వేర్పాటు వాదులు కోరుతున్నారని ఆయన అన్నారు.

రాష్ట్ర విభజన వల్ల ప్రజల సమస్యలు పరిష్కారం కాజాలవని సమైక్య రాష్ట్రంలో ప్రజలు నిర్మాణాత్మకంగా కృషి చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని శ్రీ అంజయ్య వివరించారు.

శ్రీ వెంకటసుబ్బయ్య (ఎం. పి. ఆంధ్ర), శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (ఎం. పి.), శ్రీ పి. నరసారెడ్డి, తెలంగాణా ప్రాంతీయ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సయిద్ రహమత్‌ఆలి ప్రభృతులు కూడా ఈ సభలో ప్రసంగించారు.

మద్రాసు, ఫిబ్రవరి 26: తమిళనాడు ప్రభుత్వం నిరుద్యోగులైన విద్యావంతుల సమస్యా పరిష్కారానికి రు. 15 కోట్లతో ఒక పథకాన్ని రూపొందించింది.

భారత్–అమెరికా మైత్రి: సిస్కో వివరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 26: భారత్–అమెరికా సంబంధాలను మరింత స్నేహపూర్వకం చేసేందుకు తగిన పరిస్థితులు యిప్పుడు వున్నవని, అమెరికా విదేశాంగ ఉపమంత్రి శ్రీ జోసెఫ్ సిస్కో తెలిపారు.

నిన్న దేశవ్యాప్తంగా ప్రసారమైన టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ అమెరికా, భారత ప్రభుత్వాలు యిటీవల చేసిన ప్రకటనలు, శ్రీ మొయినిహాన్‌ను న్యూఢిల్లీలో రాయబారిగా నియమించడం యిందుకు తార్కాణాలని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌తోను, బంగ్లాదేశ్‌తోనే గాక, భారత్‌తోనే గాక నిరంతర సత్సంబంధాలు ఏర్పరుచుకోవాలని అధ్యక్షుడు నిక్సన్ కోరుతున్నందున శ్రీ మొయినిహాన్ వంటి ప్రముఖుని రాయబారిగా నియమించారని ఆయన తెలిపారు.

—:o:—

పశ్చిమ కృష్ణా ఎన్.జి.ఓలకు సహాయం

విజయవాడ, ఫిబ్రవరి26 : పశ్చిమకృష్ణా జిల్లా ఎన్. జి. ఓ. ల సంఘం ఆర్థిక సహాయ సంఘం కన్వీనర్‌కు సమ్మె చేస్తున్నవారి సహాయార్థం ఈ దిగువ మొత్తాలు చేరాయి: నెల్లి గ్రామసంఘం తరపున శ్రీ సి. హెచ్. వి. ప్రసాదరావు రు. 250.

కోలవెన్ను అధ్యక్షుడు శ్రీ ఆదుసుమిల్లి జగన్మోహనరావు 20 బస్తాల ధాన్యం. కంకిపాడు, సమితి ఎన్. జి. ఓ. ల కన్వీనర్ శ్రీ ఎం. ధర్మారావు రు. 371, పదిబస్తాల ధాన్యం, బస్తాన్నర బియ్యం ఈ సహాయానికి కన్వీనర్ శ్రీ కె. సీతారామయ్య కృతజ్ఞత తెలిపారు.

—:o:—

ఏరులపాడు యువజనుల ఆదర్శం

కంచికచర్ల, ఫిబ్రవరి 26 : నందిగామ తాలూకా ఏరులపాడు గ్రామ విద్యార్థి యువజన సంఘ ఆధ్వర్యాన విద్యార్థులు, యువకులు, చేపాలలు, ఏరులపాడు, పల్లెంపల్లి, దాములూరు జయంతి, దొడ్డదేవరపాడు, కొణతవరిపి గ్రామాలలోని రైతులనుండి సమ్మెచేస్తున్న ప్రభుత్వోద్యోగులకొరకు, ధన, ధాన్యరూపములో మొత్తం రు. 743.20 విరాళాలను వసూలు చేశారు. ఆమొత్తంతో సమ్మె చేస్తున్న వీరులపాడు గ్రామంలోని ఉద్యోగులకు 320 కిలోల బియ్యం, కంచికచర్లలోని ఉద్యోగులకు 400 కిలోల బియ్యం ఉచితముగా పంచారు.

వీరులపాడు విద్యార్థి యువజనసంఘం వారి సహాయానికి, కంచికచర్ల బ్లాక్ యన్. జి. ఓ. ల సంఘంవారు కృతజ్ఞతలు తెలియజేశారు.

—:o:—

రాష్ట్రం ఏర్పడిన తరువాతనే పాటశాలలకు హాజరు

మాజీమంత్రి, ఫిబ్రవరి 26 : ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తరువాతనే విద్యార్థులు తరగతులకు హాజరు కాగలరని కృష్ణా జిల్లా విద్యార్థి కార్యావరణ సమితివారు పేర్కొన్నారు. విద్యార్థులు సమ్మెను ఉధృతం చేయాలని కోరారు. గుంటూరులో ప్రశాంతంగా పికెటింగ్ జరుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జీ జరపడాన్ని ఖండించారు. రాష్ట్ర సాధనకు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇప్పటికయినా సరయిన కార్యక్రమం రూపొందించగలరని వీరు అశిస్తున్నారు.

తెనాలిలో ప్రత్యేక ఆంధ్రవాదుల ఊరేగింపుపై సమైక్యవాదుల దాడి

తెనాలి, ఫిబ్రవరి 26 : ప్రత్యేకాంధ్రవాదులు నిన్నటక్కడ సైకిళ్ళపై పెద్ద పూరేగింపు జరుపుతున్నప్పుడు కొంతమంది సమైక్యవాదులు వారిపై దాడిచేయడంలో ఇరువర్గాలమధ్య సంఘర్షణ సంభవించింది. ధాధాపు 8 మందికి గాయాలు తగిలాయి.

సంఘర్ష సమితి పట్టణపౌరసమితి భారతీయ యువజనసంఘం, ఆంధ్ర విద్యార్థి సమితి, ఆంధ్రప్రజావాహిని కలసి నిన్న మధ్యాహ్నం 12—30 గంటలకు ఈ సైకిల్ ర్యాలీని ఏర్పాటు చేశాయి. పూరేగింపు లజపతిరాయ్ మెమోరియల్ క్లబ్ సమీపానికి వచ్చినప్పుడు 50 మంది సమైక్యవాదులు వారిపై దాడిచేశారు. కొన్ని సైకిళ్ళను ధ్వంసం చేశారు. ఇంతలో సి. ఆర్. పి. స్థానిక పోలీసు అధికారులు వచ్చారు. ముగ్గురిని నిర్బంధించి తీసుకొని పోయినట్లు తెలిసింది.

శాసన సభ్యుడు శ్రీ యడ్లపాటి వెంకటరావు, శాసన మండలి సభ్యుడు శ్రీ కె. లోకయ్య, ఆంధ్ర సంరక్షణ సమితి కన్వీనర్ శ్రీ రామాచార్యులు సంఘర్షణ జరిగిన ప్రాంతానికి వెళ్ళారు. సమైక్యవాదుల గుండాయిజాన్ని దాడిని వారు ఖండించారు. దాడి జరిపిన వారిని కటినంగా శిక్షించాలని వారు కోరారు.

ఇది ఇలా వుండగా పోలీసులు నిన్న ఉదయం స్థానిక ఆంధ్రసేన కార్యాలయంపై దాడి చేసి అక్కడున్న ఇద్దరు ముగ్గురిని నిర్బంధించి తీసుకొని పోయినట్లు తెలిసింది.

సమైక్యవాదులు ఏతానగరంపాడులో జరుపదలచిన సభ సందర్భంగా పోలీసులు ఈ చర్య తీసుకున్నట్లు చెబుతున్నారు.

ఏతానగరంపాడుసభ సందర్భంగా తెనాలి, ఏతానగరంపాడుల మధ్య ప్రతి 25 గజాలకు ఒక కేంద్ర పోలీసును కాపలాపెట్టడం జరిగింది.

వి. సి. సి. బ్యాంకు సిబ్బంది వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 25 : గన్నవరం పంచాయితీ సమితి స్కూల్సు ఎంప్లాయీస్ సహకార సంఘమునకు వి. సి. సి. బ్యాంకు అప్పులు బట్వాడా కాకపోవడానికి వి. సి. సి. బ్యాంకు సిబ్బంది జాప్యమే కారణమని అనుకుంటున్నారని ఈ 24వ తేదీ పత్రికలో ప్రచురించబడిన వార్తపై బ్యాంకు సిబ్బంది సంఘ సంయుక్త కార్యదర్శి టి. మాధవరావు ఇలా ప్రస్తావించారు:—

"సంఘములకు అప్పులు మంజూరు చేయుట, తిరస్కరించుట మొదలగునవి బ్యాంకు మేనేజిమెంటుకుసంబంధంగాని సిబ్బందికి సంబంధంలేదు. సదరు సంఘంవారికి అప్పు శాంక్షన్ అయి, ఆ సంఘం చేసిన కొన్ని లోపముల వలననే బట్వాడా కాక ఆగిపోయినవే. లోపములు సవరణ చేసిన దరిమిలా మాత్రమే అప్పు బట్వాడా చేయబడునని బ్యాంకువారిచే తెలియపరచబడినది.

ఇందులో సిబ్బంది జాప్యము అని ఆరోపణ చేయుట అనుచితము, దీనికి సిబ్బంది బాధ్యులుకారు.

గోధుమ అంతర్ రాష్ట్ర రవాణాపై ఆంక్షలు

రాష్ట్ర సమైక్యత పరిరక్షణ

సమైక్యవాద నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : గత శనివారం నాడు ముఖ్యమంత్రుల సభ తీసుకున్న నిర్ణయానుసారం గోధుమ బోకు వాణిజ్యం ప్రభుత్వ స్వాధీనం చేసుకునే పథకం కింద గోధుమలు, గోధుమ ఉత్పత్తుల అంతర్ రాష్ట్ర రవాణాపై నిర్బంధాలు విధిస్తారు.

వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు లోక్‌సభలో ఈ పథకాన్ని గురించిన వివరాలు తెలుపుతూ స్థూలంగా ఇలా తెలియజేశారు.

1973—74 రాబిపంటకాలంలో గోధుమ బోకు వాణిజ్యం స్వాధీనానికి అవసరమైన సన్నాహాకవర్యలన్నీ కొనబడవలనని శ్రీ అహ్మద్ చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించి ఆర్థిక, పరిపాలన, తదితర సంబంధమైన ఏర్పాట్లు వివరాలను రూపొందిస్తున్నారు.

పథకం వివరాలను గురించి శ్రీ అహ్మద్ ఈ క్రింది విధంగా తెలిపారు:

దేశమంతటా గోధుమ ప్రయివేటు బోకు వాణిజ్యంపై నిషేధం విధింపు ఒక రాష్ట్రాన్ని ఒక గోధుమ మండలంగా ఏర్పాటు చేయడం. గోధుమ అంతర్ రాష్ట్ర రవాణా భారత ఆహార సంస్థ, లేక కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల ననుసరించి ఇతర ప్రభుత్వ సంస్థల ద్వారా మాత్రమే నిర్వహింపబడడానికి అనుమతించబడుతుంది. ప్రైవేటువారికు పెడుతున్న షరతుల ప్రకారం చిల్లర వర్తకుడు వ్యాపారం చేయాలి. ఈ చిల్లర వర్తకుని నిర్వచనం ఆయారాష్ట్రాలలో పరిస్థితినిబట్టి వుంటుంది. వారు ఎంత కోటాపేరకు వ్యాపారం చేయాలి నిర్ణయించడం జరుగుతుంది. అటువంటి ప్రైవేటు పొందిన చిల్లరవర్తకులు సరాసరి ఉత్పత్తిదారులనుంచి కొనుగోలు చేయాలి. ప్రభుత్వం తరపున కొనుగోళ్లు భారత ఆహార సంస్థ, రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్యలు, రాష్ట్ర ఆహార, పౌర సప్లయి శాఖలు, ఇతర ప్రభుత్వ సంస్థలు చేస్తాయి. పట్టణ ప్రాంతాల్లో వినియయ సహకార సంఘాలు, గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ సర్వీస్ సహకార సంఘాలు సాధ్యమయినంత వరకు గోధుమ చిల్లర విక్రయానికి వినియోగించాలి.

కేంద్ర నిల్వలనుంచి విడుదలచేసే గోధుమ ప్రొక్యూర్‌మెంట్ ధరలు, విక్రయ ధరలు దేశమంతటా ఒకే విధంగా వుంటాయి.

ప్రస్తుత సంవత్సరం అవసరాలకుగాను 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా సహాయ మంత్రి శ్రీ ఎ. పి. సింగ్ తెలియజేశారు.

ఇంతవరకు 19 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడం జరిగిందని, 15 లక్షల టన్నుల గోధుమ, వైద్య ఇంతవరకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని ఆయన చెప్పారు.

కైకలూరు ఆంధ్రసేన తీర్మానం

కైకలూరు, ఫిబ్రవరి 26: కైకలూరు ఆంధ్రసేన సర్వ సభ్య సమావేశంలో ఇటీవల జరిగిన అరెస్టులను నిరసిస్తూ ఉద్యమాన్ని శాంతియుతముగా ఉధృతము చేయడానికి తీర్మానించారు. సభకు ఆంధ్రసేన కన్వీనరు శ్రీ గురజాడ లక్ష్మీనరసింహమూర్తి అధ్యక్షత వహించారు. తీర్మానాలను ఆడివి నారాయణరావు ప్రవేశపెట్టగా సాయిప్రసాద్ బలపరచగా ఏకగ్రీవముగా తీర్మానించారు.

సూర్యాపేట సంఘటన; మేజిస్ట్రేటు దర్యాప్తు

హైదరాబాదు, ఫిబ్రవరి 26:— ఈ సంఘటనపై మేజిస్ట్రేటు దర్యాప్తుకు ఉత్తర్వు అయిందని, నల్గొండ అదనపు మేజిస్ట్రేటు యీ దర్యాప్తు సాగిస్తున్నారని తెలుస్తున్నది.

గవర్నరు సానుభూతి

ఈ విషం కలిసిన మద్యం త్రాగినందువలన మృతిచెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ తమ సానుభూతిని తెలియచేశారు.

సూర్యాపేట ఆసుపత్రిలో చేర్చబడిన 85 మందిలో 34 మంది చనిపోయారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా వున్నట్లు, జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. సుబ్బయ్య తెలియచేశారు. నల్గొండ జిల్లా కేంద్ర కార్యాలయం ఆసుపత్రిలో చేర్పిన ముగ్గురిలో ఇద్దరు చనిపోయారని కూడా ఆయన చెప్పారు. పైన పేర్కొన్నవారు కాక, అనధికార లెక్కల ప్రకారం వేరే 18 మంది ప్రయివేటు ఆసుపత్రులలో, ఇండ్లలో మృతిచెందినట్లు తెలుస్తున్నదని, జిల్లా కలెక్టరు వివరించారు.

వైద్య సర్వీసు డైరెక్టరు హెచ్చరిక

విష పూరిత మద్యం త్రాగిన లక్షణాలతో వచ్చే రోగులగురించి ముఖ్యంగా వివిధచోట్లకు తిరిగే లారీ డ్రయివర్ల వంటి వ్యక్తులను గురించి జాగ్రత్త వహించవలసిందిగా, వరంగల్లు, ఖమ్మం, నల్గొండ, కృష్ణాజిల్లాల వైద్య ఆరోగ్య అధికార్లకు జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లకు ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్‌లకు నాగార్జునసాగర్‌లో కమలా నెహ్రూ ఆసుపత్రిలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌చార్జి డాక్టర్‌లకు వైద్యఆరోగ్య సర్వీసుల డైరెక్టరు తెలియ చేశారు.

సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 26: సూర్యాపేటలో విషపూరితమైన సారా త్రాగి దుర్మరణం పాలయిన వారిలో నల్గొండజిల్లా కాంగ్రెసు సంఘం ఉపాధ్యక్షుడు సూర్యాపేట పురపాలక సంఘాధ్యక్షుడు అయిన శ్రీ వి. వరసింహారెడ్డి కూడా ఉన్నారు.

ఆయన నిన్న సాయంకాలం ఉస్మానియా ఆసుపత్రిలో మరణిపోయారు.

ఏలూరు సమీపంలో 20 నాటుబాంబుల పట్టివేత

"స్వకీయ విలేఖరి"

ఏలూరు, ఫిబ్రవరి 26 : నిన్న మధ్యాహ్నం ఏలూరు సమీపంలో కారులో తీసుకు రాబడుతున్న 20 కి పైగా నాటుబాంబులను పోలీసులు పట్టివేశారు.

ఏలూరు తాలూకా పెదపాడు గ్రామ సమీపంలో రెండు కార్లలో తొమ్మిదిమంది ఆందోళనకారులు ఈ నాటు బాంబులను పట్టుకు వస్తుండగా తాలూకా సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ పి. రత్నయ్య తమ బలగంతో పట్టివేశారు. పట్టుబడ్డవారిలో కొన్ని సంస్థల నాయకులు కూడా ఉన్నట్టుగా ఎస్. సి. శ్రీ భాస్కరన్ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. బాంబులు ఇంకా ఉన్నట్టు తెలుస్తోంది. వివరాలు తెలియ లేదు.

ఏలూరులో సమైక్యవాదుల ఊరేగింపు

ఏలూరు, ఫిబ్రవరి 26 : నిన్న సాయంత్రం పట్టణ కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన సమైక్యతావాదులు పూరేగింపు జరుగుతున్న సమయంలో కొందరు సోడా బుడ్లు పూరేగింపుపై విసరడంతో పూరేగింపులోనివారు ఉద్రేకంగా కేకలువేస్తూ పరుగెత్తారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ యరకయ్య, అత్తుల సర్వేశ్వరరావు, శ్రీ పూడిఆప్పలస్వామి అడ్డుపడిఆపు చే

విజయవాడ సభలో తెన్నేటి ఉద్బోధ

ఆంధ్రుల కోర్కెను ప్రధాని ఆమోదించేవరకు ఉద్యమం

విజయవాడ, ఫిబ్రవరి 26 : దాదాపు నాలుగు మాసాల పాటు ఉద్యమం సాగిన తర్వాత, ఈ రోజున తన మనసులో ఏదాంతి నిశ్చయానికి రాలేదని చర్చలకు రావాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెబుతున్న మాటలకు ఎవరూ మోసపోరాదని, ముక్కోటి ఆంధ్రుల ఏకైక వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని యిస్తానని ఆమె అనేదే ఉద్యమం ఫలితం తగ్గరాదని, ఆంధ్ర దేశ రక్షణ కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న యిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

చిత్తశుద్ధితో, పట్టుదలతో ప్రత్యేక రాష్ట్రోద్యమాన్ని సాగిస్తున్న విద్యార్థులు ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యాన పి. డబ్ల్యు. డి. గ్రౌండ్స్‌లో జరిగిన ఈ బహిరంగ సభకు విద్యార్థి కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ పి పాల్. కమలాకరరావు అధ్యక్షత వహించారు. లక్షమందికిపైగా ప్రజలు పాల్గొన్నారయ్యారు. వీరిలో అత్యధిక సంఖ్యాకులు మహిళలు కావడం చెప్పుకోదగ్గ విశేషం.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ ప్రధానిచెప్పేదేదోవిని తర్వాత ఉద్యమ భవిష్యత్ కార్యక్రమం నిర్ణయించు కుందామనే అల సత్వం పనికిరాదని ఉద్ఘాటించారు. ఉద్యమ నాయకులని గురించి, చెదురుమాటుగా జరుగుతున్న కొన్ని సంఘటనలపై వస్తున్న విమర్శలను గురించి ప్రస్తావిస్తూ, ఏవో కొన్ని తప్పటడుగులు వేసినా లక్ష్యదీక్ష మారదని, లక్ష్యం చెదరనివ్వరాదని ఆయన ఉద్బోధించారు. ఉద్యమం చల్లారిపోయిందన్న వాదం నిజానికి బూటకమో నేటి సభ ఋజువు చేస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ కమలాకరరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ, ప్రత్యేక రాష్ట్రం వచ్చే వరకు ఉద్యమం సాగుతుందని స్పష్టం చేశారు. ప్రసంగకాంతిని గురించి, ప్రజాస్వామ్యాన్ని గురించి పెద్దమాటలు చెప్పేప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అలనాటి పాస్త్రీవారుగారిపరే మృతిసమయంలోని ఒక రాష్ట్రంలో జరుగుతున్న ఉద్యమాన్ని చూడకుండా కళ్ళకు గంతలుకట్టుకోవడాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. నాయకులు ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక రాష్ట్రం కావాలని పెద్ద కబుర్లు చెబుతూ విని తమ స్వార్థ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికే ప్రధానంగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగిస్తూ కొందరు తమ స్వార్థం చూసుకుంటే రాష్ట్రాన్ని బలుకునని, నాకే ప్రజలకు మరణం అలుపోతానని, ప్రజాపోరాటం నడుపుతూన్న ఈ ప్రత్యేకరాష్ట్రోద్యమాన్ని ఎవరూ అణచలేరని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం మనుష్య పై చర్యలకు గౌరవ ప్రదమైన అర్థానం వస్తే తప్పక చర్చలు జరుపవ పసిదేనని ఆయన అన్నారు. ఉద్యమంలో భాగంగానైనా కొన్ని కొన్ని చర్యల వల్ల ధరల పెరుగుదల వంటివి సంభవించి, సామాన్య ప్రజలు యిబ్బందులకు గురికావలసి రావడం వల్ల వాటిని ఉపసంహరించాలన్న నిర్ణయం జరిగిందని చెబుతూ, అభిప్రాయ బేధాలున్నంత మాత్రాన పరస్పర నిందలు తగవని తమ అభిప్రాయమని ఆయన పేర్కొన్నారు.

మాజీ శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య ప్రసంగిస్తూ ప్రస్తుత రాష్ట్ర శాసనసభలోగల మొత్తం 287 మంది శాసన సభ్యులలో ప్రత్యేకాంధ్రకోరేవారు 110 మంది, ప్రత్యేక తెలంగాణా కోరేవారు 40 మంది మాత్రం వున్నారని, అందువల్ల ప్రస్తుత శాసన సభలో రాష్ట్ర విభజనపై తీర్మానం పెట్టినప్పుడువీరిలో ఏకొద్దిమంది మనసు మార్చుకున్నా ఆ తీర్మానం వీగిపోయి, అసలు లక్ష్యమే దెబ్బతినగల ప్రమాదం వున్నదని, కనుక శాసన సభను రద్దు చేయడం అత్యవసరమని చెప్పారు.

ఉద్యమ తీవ్రతవల్లగాని, కర్ఫ్యూ, 144 సెక్షన్ విధింపువంటి చర్యలవల్లగాని విధులకు హాజరు కాలేక పోయిన ప్రభుత్వోద్యోగులపై ముఖ్యంగా రైల్వే ఉద్యోగులవంటి వారిపై ఏరాంటి శిక్షా చర్యలు అమలు జరుపడానికి చట్టరీత్యా వీలులేదని, అలాంటి చర్యలను నిరోధించడానికి, ఉద్యోగులకు తగు రక్షణ సుకూర్చడానికి అధ్యకార్యాచరణ సంఘం కృషిచేస్తుందని శ్రీ ప్రగడకోటయ్య హామీ యిచ్చారు.

ఆంధ్రరాష్ట్రశాసనసభ మాజీ ఉప సభాపతి శ్రీ పసం సూర్యప్రకాశరావు ప్రసంగిస్తూ, ఉద్యమ నాయకుల మని చెప్పుకుంటున్న వారందరూ కలిసి కట్టుగా ఒక మార్గాన నడవిస్తూంటే ఈ పాటికే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం సిద్ధించి వుండేదని అన్నారు. ముమ్మాటికీ ప్రజలు ఉద్యమం సాగిస్తుంటే కొందరు నాయకులు ఛిల్లి పెళ్ళ మంతనాలు చేయడం సిగ్గుచేటయిన విషయమని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ వారంతా తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన కోరారు.

విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ పి. టి. ఎం. ప్రసాద్ ప్రసంగిస్తూ ఆంధ్రదేశంలోగాని ప్రాంతాల మధ్యఆదాయ, వ్యయాల విభజనలో జరుగుతున్న అసంగతాలను పొదాహరణంగా వివరించారు. కారణం చేత పరిశ్రమవల్ల ఉద్యమానికి దెబ్బ తగిలినంతని, ఆంధ్రకార్యాచరణ సంఘం గుంటూరులో చేయబడ్డ తీర్మానం సరిగా తిరుగుతామని ఆయన స్పష్టం చేశారు.

చలనచిత్రనటుడు డాక్టర్ ప్రభాకరరెడ్డి ప్రసంగిస్తూ, సోషలిజంను గురించి చెప్పే వారు ముల్కీ నిబంధనలను బలపరచడం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధమని అన్నారు. సినిమారంగంలోని కళాకారులు యితర వర్గాల వారు ఈ ఉద్యమం చేయక పున్నారని ఆయన హామీ యిచ్చారు.

విద్యార్థిని పద్మరాజి ప్రసంగిస్తూ, రేపు రైల్వేస్టేషన్‌నద్ద, ఆర్. టి. సి. డిపోవద్ద పికెటింగ్ జరుగుతుందని ప్రకటించారు.

ఆంధ్రకేంద్రకార్యాచరణసమితి కార్యదర్శి డాక్టర్ ప్రకాశచంద్రతపస్వి, శ్రీమతి చావరాలపైమతి ప్రభృతులు కూడా ప్రసంగించారు. సినీరచయిత శ్రీ గోపి ఉద్యమాన్ని కీర్తిస్తూ గేయం చదివారు.

సభాప్రారంభానికి ముందు ఉద్యమాన్ని బలపరుస్తూ, ప్రధాని మొండి పట్టుదలను విమర్శిస్తూ గాయకులు పాటలు పాడారు. సభాంతంలో విద్యార్థులు నాయకులమని చెప్పుకుంటున్న వారి చర్యలను తీవ్రంగా విమర్శించేకరపత్రం చదివారు. ఈ కార్యక్రమాన్నంతటినీ డాక్టర్ ప్రభాకరరెడ్డి వెంటవచ్చిన బృందం వారు చలన చిత్రంగా తీశారు.

---:o:---

50 సంస్థల ఆధ్వర్యాన 25 వ తేదీన విజయవాడలో జరిగిన బ్రహ్మాండమయిన వూరేగింపు దృశ్యం

కేంద్రంతో చర్చలో విద్యార్థులకు పాత్ర తెనాలి సభ విజ్ఞప్తి

తెనాలి, ఫిబ్రవరి 26 : ది యూనివర్శిటీ స్టూడెంట్స్ ఫ్రంట్ డిమాండ్, "ది యూనివర్శిటీ స్టూడెంట్ ఫ్రంట్ (తెనాలి బ్రాంచ్) ఆధ్వర్యంలో 200 మంది యూనివర్శిటీ విద్యార్థులతో 23వ తేదీన తెనాలి కమీషన్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్‌లో ఒక సమావేశం జరిగింది.

కన్వీనర్ శ్రీ ఎం. ఎస్. ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ప్రారంభములో మృత వీరుల సంస్మరణార్థం రెండు నిముషాల మౌనం పాటించారు.

నేటి ఆంధ్ర ఉద్యమానికి మూలస్థంభాలైన, ఎన్ని త్యాగాలకైనా వెనుకాడని, విద్యార్థులను నేటి ఉద్యమ నాయకులు విస్మరించడం గర్హనీయమనీ, అట్టి విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించకపోవడం శోచనీయమనీ, "అట్టి పరిస్థితులలోను విద్యాసంవత్సరం రద్దు కాదా" అనే సరళమైన పద్ధతులకు తిలాంజలి పరమతులలో పోర్చాలనీ కేంద్రంతో జరుపబోయే చర్చలలో అన్ని పక్షములతోపాటు టీచర్లకు ప్రాతినిధ్యం కల్పించాలని తీర్మానించడం, ఆంధ్ర ప్రాంతమందలి యూనివర్శిటీ విద్యార్థులందరితో ఒక సభపెట్టాలని చేయాలని సమావేశం నిర్ణయించింది. ఒక్కొక్క పాకెట్టునుంచి ఇద్దరు ప్రతినిధులు చొప్పున ఈ దిగువ వారిని ఎన్నుకొనడమైనది. శ్రీయుతులు కె. ప్రేమమోహన్, కె. వి. విశ్వేశ్వరరావు (ఇంజినీరింగ్) కె. ఎల్. ఎన్. ప్రసాద్, టి. జె. ఎస్. ప్రసాద్ (మెడిసిన్), ఆంజనేయప్రసాద్, కోటేశ్వరరావు (సైన్సు)), బి. మధుసూదన్, ఎం. రంగారావు (ఆర్ట్స్)), వి. రామచంద్రరావు (పి. వి.).

భవిష్యత్తు కార్యక్రమమును నిర్ణయించడానికై తుది నిర్ణయాలను గైకొనటానికై మరల మార్చి రెండున సమావేశం జరపాలని నిర్ణయించారు. (స్వ.వి.)

ఆంధ్రశక్తి ప్రకటన

ఆంధ్రులు చాలా శాంతివరులని, వారికి ఎట్టి అన్యాయం జరిగినా వారు మర్చిపోరని, ఆంధ్ర ప్రజలు సాయుధ పోరాటం చైపు మొగ్గకుండా వెంటనే ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటు చేయాలి. బి. వి. సుబ్బారెడ్డి, అచ్చన్న, విశ్వనాథం నాయకత్వంలో వెంటనే పోటీ ప్రభుత్వము ఏర్పాటు చేయాలని, ఆ ప్రభుత్వమునకు ఆంధ్ర శక్తి పూర్తి మద్దతునిస్తుందని, ఆంధ్రశక్తి ఒక ప్రకటనలో పేర్కొన్నది.

స్కూళ్లు మార్చి 4 వరకు మూత

విజయవాడ, గుడివాడ, బందరు, పటమటల్లో

విజయవాడ, ఫిబ్రవరి 26 : విజయవాడ గుడివాడ, మచిలీపట్నం, పటమట పంచాయితీసమితిలోని ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలతోసహా అన్ని విద్యాసంస్థలకు 1973 మార్చి 4వ తేదీవరకు (ఆ రోజుతో సహా) మూసివేయబడతాయని కృష్ణాజిల్లా కలెక్టరు నిన్న తెలియజేశారు.

---:o:---

శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒంటిపూట భోజనం

విజయవాడ, ఫిబ్రవరి 26 : ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం ఉద్యమంలో దూకి అర్థికంగా అనేకగాయపడిన బ్యాంకుదారులకు గురి అవుతున్న ఎస్. బి. ఐ.,కు సంతృప్తికరమయినసహాయం అందించేవరకు ఒకపూట భోజనం మానివేయాలని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయాన్ని ఆయన ఈనెల 16వ తేదీ నుంచి అమలు జరుపుతున్నారు. 79 సంవత్సరాల వయస్సులో రాత్రిబంధ్లు ఉద్యమంలో తిరుగుతున్న శ్రీ విశ్వనాథంగారు ఈ నిర్ణయం ఆరోగ్యానికి మంచిదికాదని మిత్రులు చెప్పినా వినకుండా ఒంటిపూట భోజనం చేస్తున్నారు.

శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి

ప్రత్యేకాంధ్ర సాధనకై కొత్త రాజకీయ పార్టీ

గుంటూరు, ఫిబ్రవరి 26 : ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సంఘ ప్రెసిడియం సభ్యులు అసెంబ్లీ సోషలిస్టు డెమోక్రటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ సిల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నిన్న సాయంత్రం పత్రికల వారితో మాట్లాడుతూ ప్రజలను బాధలనుండి విముక్తిచేయుటకు విద్యార్థుల విద్యా సంవత్సరం కాపాడుటకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 27వ తారీఖున పార్లమెంటులో ప్రత్యేక రాష్ట్రం వెంటనే ప్రకటించాలి అని కోరారు. ఆలస్యించిన కొలది విప్లవ దోరణికి రాష్ట్రమలవాటుపడి ప్రజాస్వామ్య మనుగడకు ప్రతిబంధకమేర్పడుతుందనిఆయన హెచ్చరించారు.

27వ ప్రధాని ప్రత్యేక రాష్ట్రము ప్రకటించకపోతే కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు ప్రతిపక్షములో కూర్చొనవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. 28న సర్వశ్రీ బి. వి. సుబ్బారెడ్డి, తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న, జూపూడి యజ్ఞనారాయణ, తదితర ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేకాంధ్ర రాజకీయ పార్టీ పొడచూపిని స్థాపించవలెనని ఆయన కోరారు.

ప్రత్యేక తెలంగాణా నినాదముతో రాజ్యసభ సభ్యత్వము పొందిన శ్రీ వి. బి. రాజు నేడు స్వార్థ దృష్టితో సమైక్య రాష్ట్రము ముఖ్యమంత్రి పదవి చేపట్టుటకు సమైక్యతను ప్రబోధించుచున్నారని ఆరోపించారు.

ఉభయ ప్రాంతాలలోను అధిక మెజారిటీ శాసనసభ్యులు పార్టీలు కోరుతున్నప్పుడు వారి రాజీనామా ప్రశ్నగాని అసెంబ్లీ రద్దు సమస్యగాని లేదు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హోం మంత్రి ఉమాశంకర్ దీక్షిత్ ప్రత్యేకాంధ్ర కోర్కెలోని అంశములు భవిష్యత్తికి పూర్తిగా అర్థము చేసుకున్నట్లు కనపడుతున్నదన్నారు.

భూసంస్కరణలు చట్టంగా రూపొందుతున్నవి కనుక రాష్ట్ర విభజన జరిగిన పిమ్మట పేదవారికి భూములు ఉచితముగా ఇచ్చు సవరణతో రూఢిగా అమలుజరుపవచ్చునని, రాజధాని విషయమై కొంతమంది అనవసర దుష్ప్రచారము చేస్తున్నారు. వికేంద్రీకరణ పద్ధతిన అన్నియు ఏర్పరచి అందరినీ సంతృప్తిపరచవచ్చునని ఆయన వివరించారు.

పోలీసు కాల్పులపై న్యాయవిచారణ ప్రజాస్వామ్యములో సహజమై ఉండగా, అట్టిదానికి ఉత్తర్వుల జారీ చేయకుండుట శోచనీయము అని విమర్శించారు.

చివరగా శ్రీ గౌతు లచ్చన్న ఉద్యమంలో ఉన్నవారిని ఉండమని, వెళ్లపోదలచినవారిని వెళ్ళిపొమ్మని అనుట చాలా విచారకరం. ఇందులో దాక్కుపోయేది ఏమీ లేదు. నేడు ప్రజలే నాయకులు అని ఆయన అన్నారు. ప్రస్తుతమున్న విద్యుత్ కొరత, ప్రభుత్వపు లూటీదృష్టిలేని దానికి నిదర్శనమని, ఉద్యమమునకు దానికి సంబంధము లేదు అన్నారు.

నిన్న శ్రీ శ్రీనివాసులురెడ్డి జరిపిన సమావేశంలో సర్వశ్రీ విళ్ళంకరావు వెంకటరత్నం, పి. గంగాధరరెడ్డి, వజ్రాల వెంకటరెడ్డి, జి. రామస్వామిరెడ్డి గారలు తమ తమ అభిప్రాయములను వెల్లడించారు.

ఉప్పులూరు గ్రామస్థుల వితరణ

ఉప్పులూరు, ఫిబ్రవరి 26 : ప్రత్యేక ఆంధ్ర వచ్చు వరకు పోరాడుతామని నిలిచిన ఎస్. జి. ఒ. లకు సహకార్థం గ్రామ మునసబుగారి ఆధ్వర్యమున గ్రామవాసులు ఉత్సాహంతో 30 బస్తాల ధాన్యమును సేకరించారు. ఈ ధాన్యమును 10 బస్తాలు పశ్చిమ కృష్ణాజిల్లా ఎస్. జి. ఒ. లకు, 10 బస్తాలు కంకిపాడు సమితి ఎస్. జి. ఒ. లకు, 10 బస్తాలు స్థానిక ఎస్. జి. ఒ. లకు ఇచ్చినట్లు గ్రామసర్పంచ్ తెలియజేశారు.

కేంద్రానికి వాజ్‌పేయి సవాలు

ధైర్యంవుంటే ఆంధ్రప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ జరపాలి

షిమోగా, ఫిబ్రవరి 26 : గోవాలో జరిపినట్లుగానే ఆంధ్ర సమస్యపై ఆంధ్రలో కూడా ధైర్యం ఉంటే ప్రజాభిప్రాయసేకరణ జరుపవలసినదిగా జనసంఘం నాయకుడు శ్రీవాజపేయీ నిన్నఇచ్చట ప్రసంగిస్తూ కేంద్రప్రభుత్వాన్ని సవాలు చేశారు.

విలేఖరులతో శ్రీ వాజపేయీ ప్రసంగిస్తూ ఆంధ్ర సమస్యకు, విదర్భ పొరాష్ట్ర సమస్యకు సంబంధం లేదని స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇరు ప్రాంతాలవారు పోట్లాడుచే కోరుతున్నారు. కాగా విదర్భలోగాని పొరాష్ట్రలోగాని ప్రత్యేక రాష్ట్ర కోర్కెయే బయటపడలేదు. అని జనసంఘ నాయకుడు వివరించారు.

పొజ్జగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘాన్ని నియమించాలని జనసంఘంకోరుతున్నదని ఆయన పునరుద్ఘాటించారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ ఆంధ్రలో జనసంఘపు అప్రతిష్టపాలు చేయటానికే బాంబు కేసుల విషయంలో జనసంఘం నాయకులను అరెస్టు చేసినట్లు విమర్శించారు. ప్రేలుడు సంఘటనపై వివరణ జరిపించాలని కూడా ఆయన కోరారు. అక్కడ ప్రేలుడులో మృతిచెందిన వ్యక్తి తనపై సోడా బుడ్డి విసరబడటంవలన తనకు బలమైన గాయాలు తగిలినట్లు పేర్కొన్నట్లు కూడా శ్రీ

28న బందరులో ఊరేగింపు : సభ

బందరు, ఫిబ్రవరి 26 : బందరు బస్తీ విద్యార్థి కార్యాచరణ సమితి ఆధ్వర్యాన ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు బందరు కోనేరు సెంటర్ నుంచి బ్రహ్మాండమైన పూరేగింపు జరుగుతుందని, ఈ పూరేగింపులో అందరూ పాల్గొనాలని సమితిప్రధాన కార్యదర్శి శ్రీ పేటేటి నాగేశ్వరరావు తెలియజేస్తున్నారు. పూరేగింపు అనంతరం లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో జరిగే బహిరంగసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభృతి నాయకులు ప్రసంగిస్తారు.

బందరులో వైద్య విద్యార్థుల మహాసభ

ఆంధ్రా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన వైద్య విద్యార్థుల మహాసభ ఈ నెల 28వ ఇక్కడ జరుగుతుంది.

ఇందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సుమారు 2000 మంది ఈ సభకు హాజరవుతారని, అధ్యక్షులు శ్రీ బి. శ్రీనివాసులు తెలిపారు.

గుంటూరులో నీటి సరఫరా

గుంటూరు, ఫిబ్రవరి 26 : గుంటూరులో విద్యుత్ కొరతవల్ల నీటి సరఫరా గుంటూరు మైనర్‌వాటర్‌వర్క్స్‌ద్వారా సరఫరాలను ప్రజేయుటకు అనగా బ్రాడీపేట, అరండల్‌పేట, కొరిటపాడు, కృష్ణలాపేటలు ఉదయము 6 గంటల నుండి 9 గంటల వరకు, రోజువారీజిల్లాలకు నుండి సరఫరా అగు ప్రాంతములకు అనగా కొత్తపేట, లక్ష్మీపురంనుండి నుండి మధ్యాహ్నం 3 గంటల నుండి 6.30 గంటల వరకు సరఫరా అగునని మున్సిపల్ కమీషనర్ తెలియజేశారు.

విద్యార్థులలో అశాంతి నివారణకు మార్గాల అన్వేషణ :

మనస్తత్వశాస్త్రజ్ఞులకు నరోత్తమరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : విద్యార్థులలో నానాటికి ప్రబలుతున్న అశాంతికి కారణాలను మనస్తత్వశాస్త్రజ్ఞులు కూలంకషంగా పరిశీలించి, వాటి నివారణకు మార్గాలను ఆలోచించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి సూచించారు.

నిన్న ఉదయం ఇక్కడ జరిగిన అఖిల భారత మనస్తత్వశాస్త్రవేత్తల ప్రథమ సమావేశాన్ని శ్రీనరోత్తమరెడ్డి ప్రారంభిస్తూ విద్యార్థి లోకంలో అశాంతి పట్ల విశ్వవిద్యాలయాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయని అన్నారు. విద్యార్థులు ఈ విధంగా ఎందుకు ప్రవర్తిస్తున్నారో మనస్తత్వశాస్త్రజ్ఞులు పరిశీలన జరిపితే అది విశ్వవిద్యాలయాలకు తోడ్పడగలదని ఆయన అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మనస్తత్వ శాస్త్ర విభాగం ఏర్పాటుచేసి పదిండ్ల నిండిన సందర్భాన్ని పురస్కరించుకొని అఖిలభారత మనస్తత్వవేత్తలమహాసభ ఏర్పాటు చేశారు.

ప్రారంభంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ మనస్తత్వశాస్త్ర ప్రధానాచార్యులు డాక్టరు పరమేశ్వరన్ స్వాగతం చెప్పారు.

సమావేశానికి పలు ప్రాంతాలనుండి 50 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

సమావేశానికి అధ్యక్షత వహించవలసివున్న డాక్టర్ ఎస్. జోట్ హాజరు కాకపోయినందున, ఆయన అధ్యక్షోపన్యాసాన్ని డాక్టర్ ఎస్. యాదగిరిరెడ్డి చదివారు.

శ్రీనరోత్తమరెడ్డి తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ, మనస్తత్వశాస్త్రవేత్తలు అవసరంలేని రంగం ఏదీ లేదన్నారు. ఆధునికసమాజంలో వైవిధ్యాలు, వైరుధ్యాలు ఉత్పన్నమవుతున్న దృష్ట్యా, మనస్తత్వశాస్త్రాధ్యయనం అవశ్యకత మరింత ఎక్కువగా ఏర్పడిందని ఆయన చెప్పారు. మానవాళి అనంతకాలంగా వున్నందున, మానవ జీవితాలు ఏవిధంగా మార్పులు చెందుతాయో జోస్యం చెప్పటం దుర్లభమని అయితే మనస్తత్వవేత్తలు వీటిని క్రొత్త దోరణితో పరిశీలించాలని ఆయన సూచించారు.

"పాశ్చాత్య సమాజంలోలాగే అసాధారణ దోరణులపట్ల మేము ఏదో ఒకదాని భారతీయ సమాజం ప్రభావంలోపి రాగలరని, అట్టి పరిస్థితులను ఎదుర్కొనడానికి భారతీయ తత్వవేత్తలు సమాయత్తం కావాలని శ్రీనరోత్తమరెడ్డి ఉద్బోధించారు.

రామచంద్రపురంవద్ద పంటలపరిశోధనాసంస్థ

3,400 ఎకరాల స్థల కేటాయింపు

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : మెదక్ జిల్లాలో రామచంద్రపురంవద్ద నెలకొల్పదలచిన అంతర్జాతీయ పంటల పరిశోధనా సంస్థకు 3400 ఎకరాలభూమిని యివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

గవర్నరు సలహాదారుడు శ్రీ హెచ్. వీ. సరీన్ మొన్నిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ ఈ పరిశోధనా సంస్థ ప్రపంచంలోని ఆరు పెద్ద పరిశోధనా సంస్థలలో ఒకటని, భారత్‌లో ఇలాంటిది ఇదే మొదటిదని అన్నారు.

కాయధాన్యాల అభివృద్ధికి ఈ సంస్థ కృషిచేస్తుందని, దీని స్థాపనకు 120 లక్షల డాలర్లు పెట్టుబడిపెడుతున్నారని సాలీనా నిర్వహణఖర్చు 40 లక్షల డాలర్లు పురుటుందని, అమెరికా, కెనడా, బ్రిటన్, జపాన్, ఫ్రాన్సు, జర్మనీ, నార్వే, నెదర్లాండ్స్ వంటి 27 దేశాల ప్రతినిధులు గల సంస్థదీన్ని నిర్వహిస్తుందని పోర్డ్ సంస్థ, ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులు కూడా దీనిలో వుంటారని శ్రీ సరీన్ తెలిపారు.

ఈ నిర్వహణ సంస్థలో భారత ప్రభుత్వం తరపున మంత్రివర్గ కార్యదర్శి జి. సి. ఎ. ఆర్. డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా సభ్యులుగా వుంటారు.



గంటల పంచాంగం

శ్రీ పరీధావి నం. మాఘ బహుళ దశమి

1973 ఫిబ్రవరి 27 మంగళవారం బహుళ దశమి రా. 2-56, మూల రా. 10-16, వర్జ్యం రా. 8-28 ల 10-16 కు. 1973 ఫిబ్రవరి 28 బుధవారం బహుళ ఏకాదశి తె. 4-48, పూ.షా. రా. 12-43, వర్జ్యం రా. 8-50 ల 10-36 కు.

శివతెంత శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒకు లేదుని యిమరించు
సరుగు యిమ్మియము తు తువంబాని ఋ ఉ
పొరులకు పని సేయుము
రాయలను కరణ ధర్మపథులెక్కువే
(సుభాషితము.)

శ్రీ పరీధావి నం. మాఘ బహుళ దశమి
మంగళవారం

పంజాబుతో పరిణామాలు

కొంతకాలంగా వెలువడుతూ వస్తున్న అంకెలనిబట్టి పంజాబు భారతదేశంలో ఆర్థిక పరిస్థితి ప్రకారం చూస్తే మొదటిస్థానం ఆక్రమిస్తున్నదని అనుకోవలసి వచ్చేది. ఇటీవల మాత్రం పంజాబులో పరిస్థితులు అంతబాగా లేవనే వార్తలు వెలువడుతున్నాయి. అన్నిటికన్నా ముఖ్యమయిన సమస్య విద్యుచ్ఛక్తి కొరత అంటున్నారు. ప్రభుత్వం కొన్ని ఆకర్షణలు చూపించినప్పటికీ పరిశ్రమలు నెలకొల్పేవారికి పిటిని తగినంత అప్పువాడుకొనటం వీలు లేకపోతున్నదిటట; వాటికి సంబంధించిన తతంగం అన్నిరకాల ఆలస్యానికీ కారణం అవుతున్నదిటట కాని సమలు త్వరగా జరగటానికి ఉపయోగపడటం లేదుట.

పంజాబులో (1969 కి) పరిశ్రామిక కార్మికుల సగటు తలసరి బడి ఉన్నదా, అన్న సందేహానికి మాత్రం ఆదాయం రు. 1742 ఉంటే, అఖిల సమాధానం అంత తేలికగా దొరకదు.

భారత కార్మికుల సగటు తలసరి ఆదాయం రు. 2497 లు. ఈ పరిశ్రమలమీద ఆదాయం పంజాబు ఆదాయంలో 14 శాతంకన్నా తక్కువ ఉంటే, పశ్చిమబెంగాలులో ఇది 31 శాతం, గుజరాత్‌లో 22 శాతం, మహారాష్ట్రలో 29 శాతం ఉన్నదిట. అకాలిపార్టీవారు ఎప్పుడూ కేంద్ర ప్రభుత్వంవారు పంజాబుని అశ్రద్ధ చేస్తున్నారని ఆరోపిస్తే, ప్రస్తుతం అధికారంలోవున్న కాంగ్రెసువారు రాజకీయాలలో నిలకడలేకపోవడమే అన్ని బాధలకీ కారణం అంటున్నారట.

సుమారు ఒక వారంక్రితం చండీగఢ్‌లో జరిగిన ఒక ఉదంతాన్ని ఈ పరిస్థితులని దృష్టిలో ఉంచుకొని పరిశీలించవలసి ఉంటుంది. భారత యువక్ సమాజయొక్క పంజాబు శాఖ అక్కడ అవినీతిని వ్యతిరేకించే సమావేశాన్ని నిర్వరచింది. దీనికి శ్రీ భీమసేన సచార్ అధ్యక్షత వహించారు. భా. యు. స. పంజాబుశాఖ అధ్యక్షుడు శ్రీ తర్లోచన్ సింగ్‌రియాన్తీ ఉపన్యాసం ప్రారంభించపోతూ ఉండగా కొందరు అలజడిద్వారా భంగపాటు కలిగించి, అధ్యక్షుడి ఆసనంలో తమ మనిషిని కూర్చోపెట్టి సమావేశాన్ని తమకి తోచినట్లు నడుపుకున్నారుట. ఈ వర్గం తరపున మాట్లాడిన వారు రాష్ట్రనాయకుల స్తుతులు వల్లించారుట. ఇదంతా జరుగుతూవుండగా పోలీసులు ఉదాసీనంగా చూస్తూ ఊరుకున్నారుట. దీనంతటినీ పట్టి ఈ గొడవ చేయించినది అధికారంలోఉన్న పంజాబు కాంగ్రెసు వర్గాలవారేనని కొందరు ఊహిస్తున్నారు.

పదవిలో ఉన్నవారిని అందులో లేని ఇతరులు కిందకి దించడం ఎంతకష్టమో ఇటీవల విన్నోచోట్ల జరుగుతూ వచ్చిన సంఘటనలు తెలుపుతున్నాయి. కొంతకాలంగా భారతదేశంలో పాలకులు అనుసరిస్తూవచ్చిన విధానాలు, వారి అధికారాలని విపరీతంగా పెంచటంవలన ఒక వయివు ఆశావడేవారిని తృప్తిపరచగలగటం ద్వారా, మరొకవయివు ఎటువంటి సంచలనాన్నయినా శాంతభద్రతల సమస్యగా పరిగణించటంద్వారా పదవులు కాపాడుకొనటం మునుపటికన్నా తేలిక అవుతున్నది. అసంతృప్తిని ముందు వెనుకలు చూసుకోకుండా వ్యవహారాలకోసం వినియోగించుకొనేవారు తామూ ఏవరిదో ఒకరకం అసంతృప్తికి గురికావక తప్పదని గ్రహించాలి. ప్రస్తుతానికి అన్నిరకాల అలజడులనీ 'పెట్టుబడిదారీ వర్గాలవారు కొంద'రికి అంటగట్టటం పరిపాటి అయిపోతున్నది. అధికారంకన్నా పెద్ద పెట్టుబడి ఉన్నదా, అన్న సందేహానికి మాత్రం తావు లేదు.

దినఫలం

27-2-1973 మంగళవారం
శు సం. 1894 ఫిల్గుణమాసం 8

నూతన వ్యవహారాలకు

ఫిబ్రవరి 27 మంగళవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు

ఫిబ్రవరి 27 మంగళవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిది. (చత్రయోగం మంచిది.

28 బుధవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. (శివప్రియోగం మంచిది.

చర్మ్యమంగ దుర్మార్గమును గమనించ వలెను.

మేషం:— ఇది వరకు మీకు అందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత అభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. అశ్వనీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృషభం:— ఈ దినం మీ కార్యక్రమాలలో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది. ఉద్యోగంలో ముఖ్యమైన పనులు ఏవారు స్వయంగా చూడడం మంచిది. అనవసరమైన వ్యయం చేస్తారు. రోహిణి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం:— ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. మాతన వ్యవహారాలు లాభిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. కుటుంబవ్యవహారాలు బాగుంటాయి. పునర్వసూనక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కర్కాటకం:— రావలసిన డబ్బు సమయానికి అందక చికాకుపడవలసి యుబ్బంది కలుగుతుంది. ప్రైవేటు కార్యాలు నెరవేరుతాయి. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. పుష్యమీనక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం:— మీకు ముమ్మందులాభించిన వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీకు పేరు లభిస్తుంది. మఘా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కన్య:— కొన్ని వ్యవహారాల్లో మీరు మొగ మాటాలకు లోనై పోవడం వలన శ్రమ కలుగుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. హస్తా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తులం:— అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. విశాఖా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

వృశ్చికం:— వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలు జరుపగలరు. సమయానికి యేదో ఒక విధంగా డబ్బుచేతికి వస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

ధనుస్సు:— ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. మీ ప్రయత్నాలు లాభదాయకంగా ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం:— కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమ పడినా, ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో క్షేమం రాగలదు. పుణ్యకార్యాలు చేస్తారు. అధిక వ్యయం జరుగుతుంది. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం:— వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు అభిస్తాయి. మాతన విషయాలు తెలుసుకొంటారు. శతభిషానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం:— అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. పుణ్య కార్యాలు చేస్తారు. రేవతీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

—మహేష్

రాష్ట్రగానంలో అపశ్రుతులు; ఉద్యమ గాథలో ఉపశ్రుతులు

ఆంధ్రులందరు నిదానించి నిలబడి ఆలోచించుకోవలసినసమయమిది. సంకటనిర్మాణకు ఇది కాలంకానే మాట నిజం. కానీ కళ్ళు మూసుకుని పరుగులు పెట్టేటం మాత్రంకాదు. సి.ఆర్.పి., మిలిటరీ పరిపాలనకు తలఒగ్గవలసిన కాలం అంతకంటేలేదు. ఎవరూ ఎరుగని నవతిచిత్రాలు పాలు మనది. ఏరాష్ట్రంలోను లేని మార్కు మనది. సుసంపన్నం మనది. దాన్యం మనది. లుబోస్యం మనది. మెడమీద తలవున్న వాడెవ్వడూ సహించని సంతి యిది. దీనికి నేయవలసిన సందు వేరు. ప్రాణాలు బలి పెట్టడం దీనికి మార్గంకాదు. ఇరుగు పొరుగు రాష్ట్రాల ప్రజల సానుభూతిని (ప్రభుత్వాల సానుభూతికాదు) కోల్పోయే పనులు దీనికి మార్గాంతరం అంతకంటే కాదు. కరుణావిధులు, వీరేంద్రపాటిల్, ఛెర్లాంచెజు, పీలూమోదీలు చూపే సానుభూతి రాజకీయ విభూతి తప్ప సానుభూతికాదు. సహకారం అంతకంటేకాదు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామాలు పంపామంటు, ప్రకటనలు చేసి పార్లమెంటులో ప్రత్యేకంగా సీట్లు ప్రతిష్టాలతో పాటు కేటాయించమని అడగడానికి ఇంకా మీనమేషాలు లెక్కపెడుతున్న ఎం.పి.ల మాటేమిటి? ఆ విషయం ఎవరు ఆలోచించాలి? వీరవలసిన రైలుపట్టాలు సత్యవాలాయణపురంలోను, తిరుపతిలోను, తెనాలిలోను లేవు. ఈ అవకాశవాదుల రాజకీయ జీవితయాత్రకు ఆధారంగా కాంగ్రెస్ ముసుగులో కట్టెదుటన వున్నాయి. వీరవలసింది అదికాదు. ఇవి శత్రువులలో రెండు రకాలవారుంటారు. శత్రుముఖ శత్రువులు, మిత్రముఖ శత్రువులు. ఈ రెండో తరం వల్ల ప్రమాదం ఎక్కువ. మన ఉద్యమానికి వెన్నుపోటు పొడుస్తున్న అసలు శత్రువర్గం ఇదికాదా? ఇందిరమ్మ ఎత్తుగడలకు ఏదుగడలు నీరుకాదా? కాంగ్రెస్ ప్రాదేశిక సభ్యత్వానికి రాజీనామా చేశామంటూ కాంగ్రెస్ ప్రెసిడెంటు ఏలు పులకు ధీటు కరుగెత్తి పార్టీ కళ్ళబోదుతో ప్రజాసమస్యను చూసే వీరు మనకు నాయకులు? శ్రీ బి.వి.సుబ్బారెడ్డి పాటి నిగ్రహంతెని మిగతావారు నాయకులైతే మరి సుబ్బారెడ్డి స్థానం ఏమిటి? ఈ లుబలుకులు ఇలా సాగుతుంటే సమైక్య వాదుల పకపకలు వాటుమాటునే అలా సాగుతూనే వుంటాయి. ఇక చందాలని, ఏకెటింగ్‌లని, నమ్మోనని, మనం చేసుకుంటున్నది ఆత్మవంచనకాక మరేమిటి? పార్టీ దాన్యం వదులుకోలేని ప్రజలు ప్రజాదాస్యాన్ని తప్పించగలరా?

పార్టీకి రాజీనామా పంపిన కొమ్మారెడ్డి వారు మొన్న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎందుకు కూర్చున్నట్టు? అందరిచేత ఆహింసాపాటాలు చెప్పించుకునే దుర్గత తెలుగు జాతికి ఎందుకు లెస్తున్నట్టు? మన నాయకత్వ దారిద్ర్యం తప్పనిసరి కాదు. రెండు దశాబ్దాలుగా తెలుగుజాతికి పట్టిన దారిద్ర్యమే అది!

ఈనాడు ఆంధ్రులను శీలహత్యకు గురి చేస్తున్నది ఇందిరాగాంధి. ఆమెకు అవకాశం ఇస్తున్నది మన తొందరపాటు. అసలోచిత ఆత్మబలిదానం. ఢిల్లీకి మనం పీడిన పట్టాలు భోగట్టాయేగాని, దోగాట్టుకున్న ప్రాణాల తప్పిళ్ళు తెలియడంలేదు. మన నాయకులనబడేవారు — ముగ్గురు నలుగురిని మినహాయిస్తే — వినాయకులు! సంఘ విద్రోహశక్తులను ఏరివేయగల ప్రభుత్వం మనకు లేదు. మన ఉద్యమంలో చోటు చేసుకుని మనకి చెడ్డపేరు తెచ్చి లక్ష్యభ్రష్టికీ, నిధికీ చేటు తెస్తున్న ఈ విద్రోహ శక్తులను మనమే ఏరివేయాలి. దాన్ధార్థ్యం, అాయర్యం, ఏద్యార్థులు, విద్యనంతులు, ఉద్యోగులు పాల్గొంటున్నా మన ఉద్యమానికి రాకూడని చెడ్డపేరు వస్తుంటున్నది. పీళ్ళ అండచూసుకుని ప్రధాని కరుచుకుని. ఆ సంగతి శ్రీమతి ఇందిరాగాంధికి బాగా తెలుసు. ఆమె సత్యసంధురాలా? ఏ స్థాయికి చెందినదో ఏమాత్రం పరిశీలించుకున్నా, చెప్పడంకన్న పనిలేదు. అబద్ధాలకు ఆద్యురాలగా 'అంతరాత్మ' ఆమెను సృష్టించింది. ఈనాడు ఆ 'అంతరాత్మనే మేల్కొల్పి 'నీవున్నప్పుడు విద్యుదుత్పత్తి జరిగిన్నే' అనడానికి మన కాంగ్రెస్ పెర్వాటు వాదులకు నోరురావడం లేదా? పదవులు రాకుండా పోతాయని పెదవులు కరుచుకోలేదా? ఇటువంటి చట్టుబండల నాయకత్వానికి ప్రాణబలిదానం అపాత్రదానం కాదా? ఈ నాయకమ్మన్యులే ప్రధానికి అయుధాలు. సి.ఆర్.పి. వాళ్ళు కాదు. కొట్టేది చేయరావచ్చు. కానీ తిరిగి చేతిని కొట్టే ప్రయత్నం ఏమిటి? అంగిని నిదుని అంగ దిపాంగాలపై పడితే అంతకంటే అవివేకి మేనుంటుంది? సి.ఆర్.పి. వాళ్ళు, మిలిటరీవాళ్ళు ఆంధ్రులకు శత్రువులకారు. శత్రుభావం సహించని కేంద్రానికి చేతులు. 'మాకు తల్లులు లేరా? అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు లేరా? మేం మానవులం కామా? మమ్మల్ని ఎందుకిలా నిందిస్తారు?' అని సి.ఆర్.పి. అధికారి ఒకరు కదలలేక కన్నీరు పెట్టుకోలేదా? ఒక్కొక్క సి.ఆర్.పి. వాడు వందమంది నిరాయుధులను బలిచేసే స్థితి మనం తెచ్చుకోదగినదేనా? వాళ్ళ బుల్లెట్లు ముందు మన కంకరరాళ్ళు, సోడాబుడ్డు ఎందుకైనా పనికి వస్తాయా? ఎవరికోసం ఉద్యమం నడుపబడుతున్నదో వారినే, ప్రజలనే సాగా ఆగపాటు పాలుచేసే ఉద్యమంగతిని ఏ ఉద్యమకారుడు ఊహించగలడు? ఆ ఉద్యమం ఎవరికోసం? ఎవరి ప్రయోజనాలకోసం? ఎవరి ఆధిపత్యం కోసం? ఎవరి ఆధిపత్యం కోసం? ఎవరి ఆధిపత్యం క

'ఇప్పటికైనా ప్రజలతో ఐక్యమై ఉద్యమానికి నాయకత్వం వహించండి'

కాంగ్రెస్ నాయకులకు శ్రీ లచ్చన్న విజ్ఞప్తి : శ్రీ కృష్ణమూర్తి నాయుడు ప్రకటనకు సమాధానం

గుంటూరు, ఫిబ్రవరి 26: ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, 10 మంది శాసనసభ్యులు చేసిన ప్రకటనకు ఆంధ్ర ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న సమాధానం యిస్తూ, ఈ మిత్రులు తమ కాంగ్రెస్ కార్యాచరణ సమితికి నమస్కరిస్తే ఇప్పటికయినా ప్రజలతో ఐక్యమై ఉద్యమానికి నాయకత్వం వహించి ముందుకు నడవ వలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రోద్యమంలో ఎవరెవరు ఏమేమి చెప్పుడు ఎలాంటి పాత్రలు నిర్వహిస్తున్నారో ఎప్పటికప్పుడు చరిత్రకారులూ, ప్రజలు గమనిస్తున్నా, వాస్తవ పరిస్థితులు మరుగులంగా తెలుసుకోవడానికి ఇలాంటి ప్రకటనలు మరింతగా తోడ్పడగలవని తమ విశ్వాసం అంటూ శ్రీలచ్చన్న ఇలా అన్నారు :

"శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు గారు ప్రకటించినట్లు "మమ్మల్ని ఢిల్లీ వెళ్లమన్నది" వారునాకు చెప్పినట్లు గానీ, పత్రికలో వచ్చిన వార్త సరికాదు. కాని నేను అడగకుండగనే 4—2—73 తేదీన నేను నర్సరావుపేటలో సంయుక్త కార్యాచరణ సమితి సమావేశమగుచున్న భవనంలోకి ప్రవేశిస్తుండగా, హైద్రాబాద్ ఏయనపై వెళ్లబోవుచున్న శ్రీ కృష్ణమూర్తినాయుడు గారు ఎదురుబడి, తనంతటతానే నన్ను ప్రక్కగదిలోనికి తీసుకువెళ్లి "మేము కాంగ్రెసు హైకమాండు వద్దకు వెళ్లగూడదని నిర్ణయించుకొన్నాం. మీరెలాంటి సందేహం పెట్టుకోవలసిన పనిలేదు. శ్రీ బసిరెడ్డిగారికి చెప్పి పత్రికలకు ప్రకటన ఇవ్వడానికి నేను హైద్రాబాద్ వెడుతున్నాను. మీరూ శ్రీకాకుళం జిల్లా ఎప్పుడు వస్తారో చెప్పండి, నేనూ మీరూ కలసి జిల్లాలో పర్యటిద్దాం" అని అన్నారు. "చాల సంతోషం 7, 8 తేదీలలో జిల్లాకు రాగలనని" నేను చెప్పాను. ఇప్పుడు చేసేదోఅపోహలుకలిగించేవిధంగాకాంగ్రెసువాదులను విమర్శిస్తున్నట్లుగా శ్రీ కృష్ణమూర్తి నాయుడుగారు శాసన మండలి సభ్యులు 10 మంది కాంగ్రెసు మిత్రులు చేసిన ప్రకటనలో అపోహలతో కూడుకొని యున్నవని నా అభిప్రాయం.

ఇంతకు నేను చెప్పినదేమి? కాంగ్రెసు అధిష్టానవర్గంతో సంప్రదింపులున్నీ యికతేలేలేవని తనంతట తానుగా చెప్పి, మరొక నైపుణుండి వ్యక్తిగతంగా వెడుతున్నానని చెప్పటం దెబ్బకాదా యని నా ప్రశ్న. ఈ ప్రశ్నకు శ్రీ కృష్ణమూర్తి నాయుడుగారు చెప్పిన సమాధానంలో తాము ఢిల్లీ ప్రయాణం విరమించుకోడానికి మూడు కారణాలు న్నవి అవి. అప్పట్లో నాకుగాని, ప్రజలకు కాని చెప్పకపోయినా, ఇప్పుడు చెబుతున్నందుకు సంతోషం. 1, నాయకులున్నవారిని కొంతమందిని ప్రభుత్వం ఆరెస్టు చేయటం 2. మా అధ్యక్షులు శ్రీ సుబ్బారెడ్డిగారికి అస్వాస్థ్యంగా కావడం (3) పార్లమెంటుసభ్యులు కొందరికి ప్రధాని దర్శనం ఇవ్వలేక పోవటం అనేవి ఈ మూడుకారణాలు. తరువాత సర్దుకుపోయామని శ్రీ నాయుడుగారు తమ ప్రకటనలో స్పష్టపరచినారు. అంటే ఇప్పుడు జైలులో నున్న వారు నాయకులు కాదనో లేక నాయకులే అయినా వారు కాంగ్రెసు వారు కాకపోవుట మూలానో లేక వారితో తమకు సంబంధము లేదనో శ్రీ నాయుడు గారు చెప్పిన మొదటి కారణంవల్ల బుజువగుచున్నది. అంతేకాదు "ఈ ఉద్యమాన్ని ఎవరు ప్రారంభించినా, ఎవరు సాగిస్తున్నప్పటికీ మాకు ముఖ్యము కాదు. మా కాంగ్రెసు పార్టీ నాయకుడిని ఆహ్వానించటానికి మాకు సంబంధించిన పార్లమెంటు సభ్యులకు ప్రధాని దర్శనమివ్వటానికి అంగీకరించటమే" తమకు ప్రధానమని శ్రీ నాయుడుగారు భావిస్తున్నారని తాను చెప్పుచున్న మూడు కారణాలు ద్వారా వ్యక్తపడుచున్నది.

శ్రీ నాయుడుగారు ఇంకా "యితర రాజకీయపార్టీలవారు, వారి కేంద్ర నాయకులను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చి ఈ రాష్ట్ర ఉద్యమాన్ని వారి వారి స్వప్రయోజనాలకు ఉపయోగించుకొంటున్నా, తాము దానిపై ఎట్టి విమర్శ చేయలేదనియు, దానిని ప్రజలే గుర్తిస్తారనియు, తాము వారిని విమర్శించినప్పుడు వారు తమపై అభాండాలు వేయడం ఆశ్చర్యకరం" అన్నారు. ఆంధ్రలోనే సాగుతున్న ఈ మహోజ్జ్వలమైన ప్రత్యేకాంధ్రోద్యమము, ప్రజాఉద్యమంకాదని, భూస్వాములు, స్వార్థపరులు, ధనికులు లేదేదీసిన అభివృద్ధి నిరోధిక ఉద్యమమని చిలక పలుకుల వలె పదే పదే పల్లిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిగారిని, కాంగ్రెసు అధిష్టాన వర్గాన్ని 3 నెలలుగా ఆంధ్రోద్యమకారులు అవ్వోవిస్తూనే వున్నారు. కాని వారికి దయ కలుగలేదు. ఆశ్చర్యమంటమన్నుడు ప్రత్యేకాంధ్రోద్యమాన్ని బలపరుస్తూ, తీర్మానాలు చేసి ప్రకటనలు చేసిన ఇతర పార్టీల కేంద్ర నాయకులను ఆహ్వానించటం వారు ఆంధ్ర ప్రజల కోర్కెను గౌరవించి రావడంలో గల తప్పేమి? అది ఏ విధంగా ఆయా పార్టీల స్వప్రయోజనమగుతుందో శ్రీ నాయుడుగారికే తెలియాలి. "అమ్మ పెట్టదు, అడుక్కుతినివ్వదు" అనే సూక్తి శ్రీ నాయుడుగారు పాటిస్తున్నారని చెప్పవలసియుంది.

తరువాత శ్రీ నాయుడుగారు, శాసన మండలి పదిమంది మిత్రులు — నేటి ఆంధ్ర మహోద్యమము తారస్థాయికి వచ్చిందని అంగీకరిస్తూనే, ఉద్యమ వాస్తవ విషయాలు కాంగ్రెసు అధిష్టానవర్గానికి వివరించటానికి వెడితే తప్పేమని భావిస్తున్నారు. నిజముగా వారి అభిప్రాయమదే అయితే, జనవరి 20 వ తేదీ లోగా ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని మాత్రప్రాయంగా అంగీకరించకపోతే తమ కాంగ్రెసు పార్టీ సభ్యత్వాలకు రాజీనామాలు అస్త్రమని చేసుకొన్న తీర్మానం ప్రకారం పంపిన రాజీనామాలు పారబాటవి భావిస్తున్నారని అనుకోవచ్చునా? మరి పంపిన రాజీనామా పత్రాలలో 'ఇది మీకు తెలియచేయడానికి మాత్రమే' అని వ్రాయబడినవన్న వార్తలు నిజమేనా ? అని కూడా ఆలోచించవలసి వస్తున్నది. అంతే కాకుండా నాలుగు మాసాలుగా ఆంధ్రలో సాగుతున్న ఈ మహోద్యమంలో అబాల వృద్ధులు అమోఘమైన త్యాగాలుచేసి, రక్తాలు చిందించి ప్రాణాలను బలిపెట్టి ముక్కోటి ఆంధ్రులు పాగిస్తున్న ఈ ఉద్యమం ప్రజోద్యమమేనని నచ్చచెప్పవలసి యున్నదని అనటం, కేంద్ర ప్రభుత్వ పరిపాలనా దక్షతను, గూడవారిశాఖ సమర్థతను, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధిగారి ప్రతిభా విశేషాలను కించపరచటమే అని చెప్పాలి. కొన్ని వందల ప్రాణాలు బలిగొన్న ఉద్యమము తారస్థాయికి వచ్చినపుడు, ఉద్యమ నిర్వహణలో నిమగ్నమై అంతిమ విజయాన్ని సాధించనున్న తరుణములో ఉద్యమ రథసారథులనే వారు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర వాంఛను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, స్త్రీ, పురుష విచక్షణలేకుండా, క్రమము, అమానుషములైన లాఠీచార్జీ, తుపాకి కాల్పులు సాగిస్తున్న నాయకుల వద్దకు సామరస్య, సంప్రతింపులనే పేరుతో రాయబారాలకు వెళ్లాలని ప్రసంగాలు లేవదీయడం, ఉద్యమకారుల, ప్రజల దృష్టిని ఉద్యమ నిర్వహణ నుండి ప్రక్కకు మళ్లించి, ఉద్యమాన్ని వెన్నుపోటు పొడవటమే అవుతుందని వేనంటే, దాన్ని అభాండాలు వేస్తున్నారని, రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగించు కొంటున్నారని అనడము ద్వారా, ఎవరు రాజకీయ స్వప్రయోజనాలను సాధించుకోవలయునని ఆరాటపడుతున్నారో ప్రజలే నిర్ణయించాలి.

ఈ సందర్భంలో ఈ దిగువ సత్యాన్ని విస్మరించరాదు :

శ్రీ నాయుడుగారికి, మిగతా కాంగ్రెసు మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను, గత అక్టోబరు 3 వ వారంలో యీ నాటి ఆంధ్రోద్యమానికి విద్యార్థులు, ఉద్యోగులు, యువజన కాంగ్రెసువారు నాందీ ప్రస్తావన పలుకగా, కొన్ని రాజకీయ పార్టీలు, వివిధవర్గ సంస్థలు కలిసి నవంబరు 18, 19 తేదీలలో గుంటూరులో ప్రవర్తమంగా ప్రత్యేకాంధ్ర మహాసభలు బ్రహ్మాండంగా జరిపి ఆంధ్ర ప్రజాపరిషత్తు పేర్పాటు చేసి, ప్రజోద్యమ స్వరూపం కల్పించటము, నవంబరు 21 వ తేదీన కిరాతక సి.ఆర్.పి. కాల్పులలో 30 మందికి పైగా ప్రాణాలు బలి కావటము, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, వర్తకులు, కర్షకులు, కార్మికులు అంతా సమిష్టిగా వారి వారి వృత్తి, వర్గ, సంస్థల ద్వారా ఉద్యమంలో భాగస్వాములై ప్రవేశించటము, తదుపరి డిసెంబరు 10,11 తేదీలలో విజయవాడలో జరిగిన బ్రహ్మాండమైన ఆంధ్ర మహాసభలలో అనాటికి ఆంధ్రోద్యమంలో సారథ్యము వహిస్తున్న వివిధ పార్టీల వర్గ వృత్తి సంస్థలన్నింటితో సమ్మిళితమైన ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి ఏర్పడటము అందరు ఎరిగినదే! ఇన్ని జరిగిన తదుపరి మొదట వీలుకాదేమో అనుకొని ప్రధాని పంచమాత్ర వధకానికి తమ ఆమోద ముద్రవేసినా ప్రజాభిప్రాయాన్ని మన్నించి డిసెంబరు 17 వ తేదీన విజయవాడలో సమావేశమై ప్రత్యేకాంధ్ర రాష్ట్రమే తమ ధ్యేయమని ప్రకటించి తమ మంత్రి పదవులకు రాజీనామా లిచ్చిన మాజీ కాంగ్రెసు మంత్రులను, కాంగ్రెసు సభ్యులను ఆంధ్ర కేంద్ర కార్యాచరణసమితి అభినందించి తన హర్షాన్ని ప్రకటించటమే గాక, వెనుకముందు ఊగిసలాటతో అలస్యంగా ఉద్యమంలోకి వచ్చినారనే భావమే మాత్రమైన పెట్టుకొనకుండా, శ్రీ బి.వి. సుబ్బారెడ్డిగారి నాయకత్వంలో జనవరి 1వ తేదీన ఏర్పడిన ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి నాయకత్వంలో ఉద్యమాన్ని కొనసాగించడానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం తదితర ప్రముఖులతోగల ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి సిద్ధపడి ముందుకు వచ్చినది. జనవరి 11, 12 తేదీలలో సమన్వయ సంఘాన్ని ఫిబ్రవరి 3,4తేదీలలో సంయుక్త కార్యాచరణ సమితి ఏర్పాటు చేసుకొన్నది. ఈనాడు ఆ సంయుక్త కార్యాచరణ సమితి నిర్ణయాలకు విరుద్ధంగా "ఆంధ్రోద్యమ సారథులం మేమే, రాజీనామాలిచ్చినా మా కాంగ్రెస్ అధిష్టానవర్గములో మా యిష్ట ప్రకారం మేము మాట్లాడుకొంటాం" అనేవారు, ఈ ఉద్యమముద్వారా తమ రాజకీయ స్వప్రయోజనాలు సాధించుకొందామనుకొంటున్నారో, లేక వందల వేలాది ప్రాణాలు బలిపెట్టిన, పార్టీల కతీతంగా సాగుతున్న యీ మహోద్యమము యొక్క వ్యవహారాలకు సంబంధించిన సంప్రదింపులు, ఉద్యమ నిర్వాహకులందరితో కూడిన సంయుక్త నాయకత్వము పరిశీలించాలనడము, రాజకీయ స్వప్రయోజనమో?— ప్రజలే నిర్ణయించాలి.

ఇప్పటికైనా ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సిద్ధికై ఎట్టి అరమరికలులేకుండా పార్టీ రాజకీయాలప్రమేయంలేకుండా, ఎవతానై నాకంసి పని చేయడానికి— నేను, ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి సిద్ధంగానున్నదని ప్రకటిస్తున్నాను.

"దేశోద్ధారకులు"లో పద్మనాభం, నంధ్యారాణి.

విశ్వేశ్వరరావు కుమార్తె వివాహం

"దేశోద్ధారకులు" చిత్ర నిర్మాత విశ్వేశ్వరరావు జ్యేష్ఠ కుమార్తె గుడివాడ వాస్తవ్యులు అడుసుమిల్లి వెంకట సుబ్రమణ్యం గారి ద్వితీయ కుమారుడగు యస్. వి. కళ్యాణ సుందరమునందు ఫిబ్రవరి 17వ తేదీన వివాహం.

బంధు మిత్రులనేకులు విచ్చేసి వధూవరులు చిరంజీవులు మంజులను, ప్రసాదును మంగళకరమగు ఆశీస్సులతో దీవించారు.

కె. సోమాంబర రావు చిత్రీకరించారు. ఈ చిత్రానికి కృష్ణమిడిపాటి కథ, మాటలను, వ్రాశారు. సంగీతాన్ని టి. వి. రాజు, చాయాగ్రహణం శేఖర్ —సింగ్ కళను బి. ఎస్. కృష్ణ, ప్రొడక్షన్సు మహేంద్ర నిర్వహిస్తున్నారు.

"సంసారం-సాగరం"

ఫ్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి ద్విగీతి చిత్రం యిది. కథ, మాటలు, జి. శేషన్న దాసరి నారాయణరావు, దేవిబాబు. నిర్మాత కె. రాఘవ.

ఎక్కువ సంసారం దుర్భరం అన్న విజ్ఞాన్ని తెలిపే కథ యిది.

ఫిలిం ఛేంబర్ ఆధ్వర్యంలో మద్రాస్‌లో యాకింగు స్కూలు

దక్షిణ భారత ఫిలిం పరిశ్రమ దినదినానికి అభివృద్ధి చెందుతూన్నదన్న విషయం అందరికీ తెలిసిందే. తమ ప్రగతిలో మరో అడుగు ముందుకు వేయాలన్న తలంపుతో ఫిలిం వాణిజ్య మండలి వారు యాక్టింగు స్కూలు నొకదాన్ని ఫిబ్రవరి 15వ తేదీన ప్రారంభించారు.

సరిభావోచ్చారణ ఎలా వుండాలి? వేషధారణము బట్టి ఎలా నటించాలి? ఇంకా ఎన్నో ముఖ్యాంశాలపై శిక్షణ నివ్వడమే ఈ సంస్థ ముఖ్యోద్దేశం. క్రొత్త వారిలో నిబిడీకృతమై యున్న నటనా కౌశలాన్ని నిపుణతను సానబెట్టి, పరి ఆయిన మార్గంలో మల్లించేటట్లు చేయడమే ఈ సంస్థ ఆశయం. పూనా ఫిలింఇన్‌స్టిట్యూట్ ఇవ్వబడే ట్రెయినింగు లాగే వుంటుంది. ఇక్కడి శిక్షణ. ఇది రెండు సంవత్సరాల కోర్సు. తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషల్లో శిక్షణ ఇవ్వబడుతుంది. ఇప్పటికే 38 మంది క్రొత్త యువకులు ఎన్నుకోబడ్డారు.

దేశ దేశాల్లో సినిమా రంగంలోని అన్ని విషయాలను క్షుణ్ణంగా తెల్సుకొని, ప్రత్యక్షంగా పీడ్చించిన పి. లాడా రాజుగారు ఈ స్కూలుకు ప్రిన్సిపాలుగా, పంతో అధ్యక్షులుగా కె. దేవదాసు, పి. ప్రభాకర్‌లను తెల్సుకొని, గానూ నియమించడం జరిగింది.

దీక్షా శిబిరంలో షూటింగు

ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఉద్యమానికి మద్దతుగా సినీ నటులు శ్రీ కృష్ణమురాదులు నిన్న ప్రారంభించిన రిలే నిరాహార దీక్షా శిబిరంలో దీక్షా కార్యక్రమాన్ని సినిమా తీశారు శ్రీ సుబ్బారెడ్డి శిబిరాన్ని సందర్శించి ఆయన దీక్షాపరులను అభినందించిన దృశ్యాలు చిత్రీకరించబడినాయి.

శిబిరంలో రెండు పెట్రో మాక్స్‌లైట్లు వాంతి సరిపోక పోవడంతో కారు హెడ్‌లైట్లు వేసి చిత్రీకరణ సాగించారు.

అప్పటికే మూడు నాలుగు వందల మంది శిబిరం చుట్టూ గుమిగూడారు. సినిమా షూటింగ్‌ని చూసిన మరింత మంది పోగవడంతో అదంతా కేవలం సినిమా షూటింగే నని కొందరు అపోహ పడే ప్రసక్తిరాదు వున్నదని కనిపెట్టి శ్రీ జగ్గయ్య, శ్రీ పిశేటి వాయ్యాగ్రాహకుని తొందరపెట్టి చిత్రీకరణను త్వరగా ముగింప జేశారు.

—శ్రీనివాస్.

ధర్మానికి సంకెళు

ప్రియా థియేటర్సువారు గత ఆదివారం రాత్రి పిందర్యమహాలులో "ధర్మానికిసంకెళ్లు" అను సాంఘిక నాటకం ప్రదర్శించారు. శ్రీ గోటేటి రామారావు అధ్యక్షత వహించారు.

నీతి నిజాయితీలకు నిండుగ వృత్తిధర్మం నిర్వహించే ఒక పోలీసు కాన్‌స్టబుల్‌కు అతని సంసారిక జీవితంలో ఎదురయిన కొన్ని క్లిష్ట సమస్యలు ఈ నాటకంలో ప్రధానమయిన ఇతివృత్తంగా తీసుకోబడినవి.

శ్రీమతి ఆర్. పి. ప్రియ ఇందులో కాన్‌స్టబుల్ ధర్మయ్య కూతురు, గ్రుడ్డిది అయిన శాంతగా ముఖ్యమయిన పాత్రమ అత్యంత ప్రతిభావంతంగా పోషించింది. ఎ. లతాదేవి మేనత పాత్రలో రాణించింది. పి. రమణ మూర్తి, డి. ఎల్. పతి, జి. వి. రమణ, బి. వెంకయ్య, ఆర్. టి. పాల్, ఇతర పాత్రలలో బాగా నటించారు. ఇతర లైటింగు, సెట్టింగుల విషయంలో నిర్వాహకులు మంచి శ్రద్ధను చూపారు.

విరామ సమయంలో అధ్యక్షుడు శ్రీ గోటేటి ప్రసంగిస్తూ, ఇటువంటి ఆదర్శాత్మక నాట బృందాలను ప్రోత్సహించాలన్నారు. శ్రీమతి ఆర్. పి. ప్రియ ఈ నాటక ప్రదర్శనకు చేసిన కృషిని శ్లాఘించారు. నాటక రచయిత లిపెట్టి లక్ష్మణరావు ప్రసంగిస్తూ ఆవార్డులు పొందిన తమ నాటకాలు కొన్నిటిని పేర్కొన్నారు.

అనూరు ప్రగతి అండ్ పార్టీవారు సంగీతం సమకూర్చిన ఈ నాటకానికి బి. వెంకయ్య దర్శకత్వం వహించారు.

ఉద్యమాన్ని బలహీనపరచే విధంగా వ్యవహరించరాదు

— శ్రీ సి. వి. కె. రావు విజ్ఞప్తి

కాకినాడ, ఫిబ్రవరి 26 : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం ఇప్పుడు కీలకమైన దశ చేరుకొన్నదని, అధికారవర్గం తనకుగల అన్ని శక్తులను సిద్ధపరచాలనీ, నిర్దాక్షిణ్యంగా ఉపయోగిస్తున్నదని, ప్రత్యేకరాష్ట్ర ఉద్యమంలో పోరాటంలో పాల్గొంటున్న వారిలో చీలికలు తేవటానికి ప్రజాస్వామ్య విరుద్ధమైన అధికారవర్గం ప్రయత్నిస్తున్నదని శాసనసభ్యుడు శ్రీ సి.వి.కె.రావు విజ్ఞ ఒక పత్రికాప్రకటనలో పేర్కొనిఉద్యమంలోవున్ననాయకులూ, సంస్థలూ ఈ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ బలాన్ని విచ్ఛిన్నం చేసే ఎటువంటి మాటలు మాట్లాడటం గానీ, చర్యలు గానీ చేయరాదని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు.

ఉద్యమాన్ని వెన్నెముకగావుండేఎన్.జి.ఒలు శ్రమకు వోర్చి నడిపిస్తున్నారని వారికి ఆర్థిక సహాయం అందజేయుటకు స్థానిక సంస్థలు, జిల్లాస్థాయి సంస్థలు కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వాన్ని స్తంభింపచేసే లాంగిడిసు మనిషచ్చే శక్తి వారికి గలదని, మానవపళ్ళు

ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్

హైదరాబాదులోనూ, పరిసర ప్రాంతములలోనూ పనిచేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను

1. సేల్స్‌మన్ :— గ్రాడ్యుయేట్లు అయివుండి 30 సం. లోపు వయసు కలిగియుండవలెను. ఇంగ్లీషు, ప్రాంతీయ భాషలలో ధారాళముగా మాట్లాడగలిగి యుండవలెను. ఉపకరణముల అమ్మకములో కొంత అనుభవము వుండవలెను. జీతము నెలకు సుమారు రు. 350/—

2. సర్వీస్ మెకానిక్స్ :— ఏర్ కండిషనింగ్ ఎక్విప్‌మెంటు సర్వీసింగ్‌లో కొంత అనుభవము వుండవలెను. రిఫ్రిజిరేషన్, ఏర్ కండిషనింగ్‌లలో ఐ.టి.ఐ. సర్టిఫికేట్ వున్నట్లయితే మంచిది. జీతము నెలకు సుమారు రు. 250/—

పది లోజిలలోగా దరకాస్తులను ఎల్క్ట్రానిక్స్ లిమిటెడ్. C/o శ్రీ రామా కార్పొరేషన్, పోస్టు బాక్సు నెం. 186, హైదరాబాద్ కు పంపవలెను.

ఇండియన్ ఆయిల్ డీలర్ షిప్‌కు

నోటీసు

1. వంగల్‌వద్ద 'బి' సైట్ రిటైల్ డాట్‌లెట్ ఏరియాగా (స్థలం గలిగి అభివృద్ధిపర్చియుండిన) నియమింపబడుటకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (మార్కెటింగ్‌డివిజన్) ఉద్దేశించియున్నది.

2. అన్ని సమంగా వున్నపటికి వికలాంగులైన రక్షణ / సరిపడ్డు భద్రతా దళములకు చెందిన వ్యక్తులకు, మాజీ సైనికులకు ప్రాధాన్యత చూపబడును.

3. ఆసక్తి గలిగిన పార్టీలు ఉద్దేశించిన 'బి' సైటుకు తగిన స్థలమును సేకరించగలిగి యున్నట్లయితే పూర్తి వివరములతో దరకాస్తు చేయవచ్చును.

డిస్ట్రిక్ట్ మేనేజర్,
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్,
(మార్కెటింగ్ డివిజన్) 126— నరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్— 3.

సాధారణ కాగితముపై సక్రమముగా పూర్తిచేసిన దరకాస్తులు పై తెలిసిన అడ్రసుకు 28—3—1973 లోగా చేరవలెను. సదరు తేదీకి తర్వాత చేరు దరకాస్తులు పరిశీలించబడవు.

మార్చి 11 వరకు ఆడిటర్లచే టాక్స్ ఆఫీసుల బహిష్కరణ

విజయవాడ, ఫిబ్రవరి 26 : ఆదాయపు పన్ను, వాణిజ్యపు పన్ను కార్యాలయాలు, ట్రెజ్యరీల్స్ బహిష్కరణ మార్చి 11వ తేదీ వరకు కొనసాగించాలని ఆంధ్ర — తెలంగాణా ఆడిటర్ల స్థాయి సంఘం విజయవాడలో సమావేశమై తీర్మానించింది.

ఆంధ్ర—తెలంగాణా ఆడిటర్ల సదస్సుపు రుక్కడ గాంధీనగర్‌లో బ్రహ్మయ్య అండ్ కో కార్యాలయంలో మార్చి 7 వ తేదీ ఉదయం 10 గంటలకు జరపాలని కూడా సంఘం నిర్ణయించింది.

తక్షణం లెజిస్లేటర్ల రాజీనామా : లాయర్ల కేంద్ర సంఘం విజ్ఞప్తి

(స్వకీయ విశేషం)

కాకినాడ, ఫిబ్రవరి 26: పరిపాలనా యంత్రాంగాన్ని పరిరక్షిస్తూ స్తంభింపజేసి, రాజ్యాంగ సంబంధమైన ప్రతిష్టంభనను సృష్టించేందుకుగాను, ఆంధ్ర ప్రాంతానికి చెందిన లెజిస్లేటర్లు, పార్లమెంట్ సభ్యులు వెంటనే తమ పదవులకు రాజీనామా లివ్వాలని ఆంధ్ర న్యాయవాదుల కార్యాచరణ సంఘం కార్యదర్శివర్గం ఈ నెల 23వతేదీ మధ్యాహ్నం కాకినాడ న్యాయవాదుల సంఘ భవనంలో సమావేశమై తీర్మానించింది.

పార్టీ ప్రయోజనాలకోసం మాజీకాంగ్రెస్‌వాదులు అనుసరిస్తున్న ఎత్తుగడలను వివరిస్తూ ఐక్యతకోసం కాలాన్ని, శక్తిని వృధాచేసే బదులు, విభజనోద్యమంలో నిజమైన ఆసక్తి కలవారందరిని ఆంధ్రకేంద్ర కార్యాచరణసమితి సంఘటితపరచగలదని, పోరాటం తీవ్రతరం చేయడానికి పిలుపు నివ్వగలదని అభిప్రాయపడ్డారు. కార్యదర్శివర్గం మరొక తీర్మానంలో పేర్కొన్నది.

శాంతియుతంగా ఉద్యమం సాగిస్తున్న వారిపై పాశవికంగా రుపుతున్న లాఠీచార్జీలను, దహనకాండను సంఘం ఖండించింది.

ప్రధాని చేసే ప్రకటనలకు మోసపోవలదని సంఘం ప్రజలను హెచ్చరించింది.

సంపన్నులయిన న్యాయవాదుల తోడ్పాటుతో అన్ని న్యాయవాద సంఘాలు అవసరంలోవున్న న్యాయవాదులు, వారి గుమాస్తాలకు పరపతి సదుపాయం సమకూర్చాలని సంఘం విజ్ఞప్తి చేసింది.

శాసనసభ్యుడు వెంకటరత్నం సూచన

గుంటూరు, ఫిబ్రవరి 26 : శ్రీ నిత్యంకర్రావు వెంకటరత్నం (ఎం.ఎల్.ఎ.) ఒక ప్రకటనలో ఢిల్లీ చర్చల విషయమై సంయుక్త కార్యాచరణ సమితి నాయకుల మధ్య విభేదాలు రావడం శోచనీయమని, కాంగ్రెసువారికి గురుతర బాధ్యత వున్నదని వారి పద్ధతిని వారెంచుకొనడంలో తప్పులేదని గ్రహించటం విజ్ఞత అని అన్నారు.

28న గుంటూరులో క్రీడాకారుల ఊరేగింపు

గుంటూరు, ఫిబ్రవరి 26 : గుంటూరులోని క్రీడాకారుల బృందము 28 వ తేదీ మధ్యాహ్నము 2 గంటలకు బ్రహ్మానంద రెడ్డి స్టేడియం నుండి బ్రహ్మాండమైన పూరేగింపుతో బయలుదేరుచున్నారని, క్రీడాకారులందరు తమతమ బ్యానర్లతో తమ స్పోర్టు డ్రస్సులతో పురుషులు, స్త్రీలు, బాలురు విరివిగా పాల్గొనవలసిందని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. (స్వ.వి)

—:o:—

ఆంధ్రప్రదేశ్ విభజన: ముస్లింలీగ్ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

కాజికోడ్, ఫిబ్రవరి 26 : ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర, తెలంగాణాల ప్రజలు పేర్పాటుని కోరుతున్నారు కాబట్టి ఆ కోర్కెను కేంద్రం వెంటనే అంగీకరించాలని ముస్లింలీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇబ్రహీం సులేమాన్ సైట్ నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

బట్టలను మెరిసేలా శుభ్రముగా యింటి వద్ద ఉతుకుకొనుటకు పొదుపైన పద్ధతి

హనుమాన్ 777 బారు సబ్బు



హనుమాన్ ఆయిల్ మిల్స్, బొంబాయి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు : 10—2—2, కె. పి. గార్డన్స్, హైదరాబాద్ 4.

పి. పి. డబ్ల్యు. డి. / రాష్ట్ర, పి. డబ్ల్యు. డి / రైల్వేలకు చెందిన 111వ తరగతికి చెంది, మోదింపబడినట్టి కంట్రాక్టర్ల నుండి, యీ క్రింద వివరించిన పనికి, సీలువేసిన టెండర్లు వాగ్దానాలు చేయ గోరబడుచున్నవి.

పని పేరు	పనికి సంబంధించిన ప్రదేశం	ఇ. సి. డి. రు.	పని పూర్తి కావుపు కాలం
[illegible] పల్లి, మూడుతో రైస్ మిల్లు వద్ద 20'—0" స్క్వాయరుల మూడుతేలి సుబ్బు మిల్లుపుట.	సత్తెపల్లి	1,000/—	4 నెలలు

ఈ పనికి సంబంధించిన టెండరు డాకుమెంట్లు, మరియు పూర్తి వివరములు కావలసినవారు వాటిని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (సివిల్) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీసు, హైదరాబాద్—4 వారి దగ్గర పెట్టు ఒకటికి రు. 15/— (పదునైదు రూపాయలు మాత్రం) చెల్లించి, (తిరుగు జమాబాకు) తేదీ 6—3—1973 నుండి 9—3—1973 వరకు ఉదయము 10 గంటల నుండి సా. 5 గంటలు మధ్య పొందవచ్చును. ఈ టెండరు పత్రములకు ధరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ 2—3—1973.

పైన తెలుపబడిన యెత్తిన్ని తీసుకొనుట, రిజర్వు చేయుటలో గ్యారంటీగల యే పెడ్యూలు బ్యాంకు నుండి గాని సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారి పేరు మీద పొందిన డిమాండ్ (డ్రాఫ్ట్) / డిపాజిట్ — ఎర్ — కాల్ రసీదు రూపములో పొంది, ప్రతి టెండరులో జతపర్చి పంపవలెను. ఎత్తిన్ని పాటలు చేయుండా అందుకొన్న టెండరు నిరాకరింపబడుచున్నది.

పైన తెలుపబడిన టెండరు డాకుమెంట్లు, రిజర్వు బ్యాంకులో గ్యారంటీగల యే పెడ్యూలు బ్యాంకు నుండి గాని సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారి పేరు మీద పొందిన డిమాండ్ (డ్రాఫ్ట్) / డిపాజిట్ — ఎర్ — కాల్ రసీదు రూపములో పొంది, ప్రతి టెండరులో జతపర్చి పంపవలెను. ఎత్తిన్ని పాటలు చేయుండా అందుకొన్న టెండరు నిరాకరింపబడుచున్నది.

రిజిస్టెడ్ పోస్టు / తగిన అతికించి యివ్వబడ

తమిళనాడు బడ్జెట్‌లో రు 49 లక్షలు మిగులు

మద్రాసు, ఫిబ్రవరి 26 : తమిళనాడు ఆర్థికమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడు 1973–74 సంవత్సరానికి 49 లక్షల రూపాయలు మిగులు బడ్జెటును శాసన సభకు సమర్పించారు.

బడ్జెట్‌లో 465.56 కోట్ల రూపాయలు ఆదాయం, 465.07 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా వేయబడింది.

1972–73 బడ్జెట్‌లో 1.80 కోట్ల రూపాయలు మిగులు చూపించిన సంగతి మంత్రి తెలపలేదు.

వెనకటి సంవత్సరాలలోలాగే ఈసారి కూడా తమిళనాడు ప్రభుత్వోద్యోగులకు 10 రూపాయలు కరువుభత్యం పెంచుతున్నట్లు శ్రీ కరుణానిధి తెలిపారు. 1973 ఫిబ్రవరి నుంచి ఇది అమలులోకి వస్తుంది. గ్రామీణ ప్రాంతాలు, స్థానిక సంస్థల నిధులకు కూడా ఈ పెంపుదల వర్తిస్తుంది. దీనివల్ల ఏటా 6 కోట్ల రూపాయలు అదనపు భారం అవుతుంది. అయితే ఆర్థిక శాస్త్రంలో భూస్థాపితమై ఒక పేదదిగా తన పెంచిన కరువుభత్యం ఉద్యోగులు ప్రాణవాయువు వంటి ''ఖాతాను జరుకవచ్చారు.

ఇంటిఅద్దె అలవెన్సు కూడా మద్రాసు నగరంలోని ఉద్యోగులకు 12 శాతంనుంచి 15 శాతానికి పెంచుతున్నట్లు శ్రీ కరుణానిధి తెలిపారు. ఇతర ప్రాంతాలలో కూడా తగిన స్థానంగా ఇంటి అద్దె అలవెన్సు పెంచుతారు.

ప్రతిపక్ష సభ్యులవాకౌట్

నేడు ముఖ్యమంత్రి కరుణానిధి తమిళనాడు శాసనసభలో బడ్జెట్ ప్రతిపాదిస్తున్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

ఉప సభాపతి శ్రీ పి. శ్రీనివాసన్ ముఖ్యమంత్రిని బడ్జెట్ సమర్పించవలసిందిగా పిలుస్తుండగా, స్వతంత్రపార్టీ నాయకుడు డాక్టర్ హెచ్. వి. హాండే నిలబడి ఒక అభ్యంతరం లేవదీస్తూ, ప్రశ్నోత్తరాల సమయం 20 నిమిషాలలోనే ముగించడంలో గల ఆవశ్యకతాన్ని ప్రశ్నించారు. ఉప సభాపతి ఈ అభ్యంతరం తోసిపుచ్చారు.

కనపడుట లేదు

శ్రీ ఏలూరు శేషగిరిరావు

(వర్తమాన) ఏలూరు బస్టాండు సమీపాన, ఎండ్లపాడు వారి వీధిలో నివసించు, సుమారు 5 అడుగుల ఎత్తు, 73 సం. వయస్సు గల ఏలూరు శేషగిరిరావు అనే వ్యక్తి ఈ నెల 11–1–1973 గురువారం ఉదయం 10 గంటల సమయంలో ఇంటి నుండి విజయవాడకు బయలుదేరి వెళ్ళి తిరిగి రాలేదు. పసుపు పచ్చ రంగు చొక్కా, తెల్ల లుంగీ ధరించి, ఎడమ కాలికి రబ్బరు చెప్పు వేసుకొని, ఎడమ చేతి మణికట్టుపై పచ్చబొట్టు గీసికొని, పసుపు పచ్చ రంగు పంచె, తెల్ల చొక్కా